


# విజయభాను


Star Facilities with Economic Price @ 1399/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, బుధవారం 31-10-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 44 పేజీలు : 8 వెల : 1 రూపాయి




GOVERNMENT OF INDIA

STATUE OF UNITY
एक भारत, श्रेष्ठ भारत

## భారతదేశం జరుపుకుంటోంది

# STATUE OF UNITY

## ప్రారంభ వేడుక

### ప్రపంచంలో అతి ఎత్తైన విగ్రహం,

# 182 మీటర్లు

### సర్దార్ పటేల్ ఉన్నత వ్యక్తిత్వానికి ప్రతీక ఈ విగ్రహం

భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో సర్దార్ పటేల్ కీలక భూమిక పోషించారు. రైతుల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి ఆయన. స్వతంత్ర భారతావని రూపశిల్పిగా ఖ్యాతి చెందిన, ఆయన 550 సంస్థానాలను విలీనం చేసి ఐక్య భారతాన్ని నిర్మించారు.

ఈనాడు, ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి సరితూగేంత ఎత్తైన విగ్రహాన్ని నిర్మించి భారతావని కృతజ్ఞతాంజలి ఘటిస్తోంది.

**ఐక్యతకు ప్రతీకయైన విగ్రహం:**
**ఐక్య భారత నిర్మాత సర్దార్ పటేల్ కు నివాళి**



స్ప్రింగ్ టెంపుల్ బుద్ధ, చైనా, 153 మీటర్లు | లేకువాన్ సేట్ క్యర్, జపాన్, 116 మీటర్లు | యుశికు డైబుత్సు, జపాన్, 110 మీటర్లు | స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, అమెరికా, 97 మీటర్లు | ద గ్రేట్ బుద్ధ, థాయిలాండ్, 91 మీటర్లు | ద మదర్ లాండ్ కాల్స్, రష్యా, 87 మీటర్లు

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ద్వారా
దేశ ప్రజలకు అంకితం

తేది: అక్టోబర్ 31, 2018
సమయం: ఉ.10.00 గం.ల నుంచి
స్థలం: సర్దార్ సరోవర్ ఆనకట్ట,
కేవడియా గ్రామం,
నర్మద జిల్లా, గుజరాత్



davp 22201/13/0015/1819

## ప్రధాన ఆకర్షణలు

- సర్దార్ పటేల్ ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనశాల
- భారత్ భవన్ ప్రదర్శన మందిరం
- 3డి ప్రొజెక్షన్ మ్యాపింగ్
- 153 మీటర్ల ఎత్తు నుండి ప్రకృతిని చూసి పర్యాటకులు తన్మయులవుతారు
- 250 డేరాలతో తీర్చిదిద్దిన టెంట్ సిటీ
- గిరిజన వస్తు ప్రదర్శనశాల హస్తకళా విపణి
- పుష్పాలు విరబూసే లోయ
- రాష్ట్రాల అతిథి గృహాలు

/sou.official, /souindia, /+StatueofUnity, www.statueofunity.in

**ఉన్నతమైన, ఉత్కృష్టమైన ఉక్కు మనిషి మన సర్దార్!**

మీ ఆత్మీయులలో...స్నేహితులలో...
పన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు....
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY, VISAKHAPATNAM-530 003
Phone : 2564353, Fax : 0891 2569004

# విజయభాను

Star Facilities with Economic Price @ 1399/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, బుధవారం 31-10-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 44 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఆదుకుంటామని నమ్మించి..

# మోసం చేశారు



- విశాఖ రైల్వేజోన్ ప్రకటించలేదు
- ఇచ్చిన నిధులు వెనక్కి తీసుకున్నారు
- ప్రధానిది ముమ్మాటికీ నమ్మకద్రోహమే
- విభజన చట్టంలో హామీలే నెరవేర్చమన్నాం
- పోలవరం నా జీవితాశయం
- ధర్మపోరాట దీక్షలో సీఎం చంద్రబాబు

2014 ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ ఇచ్చిన హామీల వీడియోలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

కడప: ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా ఏమీ కోరలేదని.. విభజన చట్టంలో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరామని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు. కొత్త రాష్ట్రానికి అండగా ఉంటారని, మోదీ హామీలు నమ్మి భాజపాతో పొత్తు పెట్టుకున్నామన్నారు. అయినా రాష్ట్రానికి అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ప్రత్యేక హోదా ఇస్తామని తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రధాని మోదీ హామీ ఇచ్చారని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రధాని మోదీ చేసింది ముమ్మాటికీ నమ్మక ద్రోహమేనని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంట్‌లో పోరాడిన ఏకైక పార్టీ తెదేపాయే అని, దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆవేదనను తమ ఎంపీలే వినిపించారన్నారు. విభజన సమయంలో రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న అరుణ్‌జైట్లీ సైతం ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు ఉండాలని చెప్పిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేకహోదాకు మద్దతిచ్చాయని.. అయినా ఎందుకివ్వరని చంద్రబాబు కేంద్రాన్ని నిలదీశారు.

**పోలవరం నా జీవితాశయం**

ఎన్ని అడ్డంకులు ఎదురైనా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని, రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చడమే తమ లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. 60 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. పోలవరం నిర్మాణానికి ఎన్నో అడ్డంకులు సృష్టించారని ఆయన ఆరోపించారు. పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, పోలవరం పూర్తి చేయడాన్ని తన జీవితాశయంగా పెట్టుకున్నట్లు వివరించారు. పట్టిసీమ పూర్తిచేసి గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేశామని చెప్పారు. కృష్ణా డెల్టాలో వాడే నీళ్ల శ్రీశైలానికి తీసుకొచ్చి తద్వారా రాయలసీమకు ఉపయోగపడేలా చేశామని, ఆ నీళ్ల రాకపోతే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 62 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని 16 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశామని వివరించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి గ్రావిటీ ద్వారా నీళ్ల తీసుకొస్తామని సీఎం చెప్పారు.

**వెనుకబడిన జిల్లాల నిధులు తీసుకున్నారు**

రాష్ట్రంలో వెనుకబడిన ఏడు జిల్లాలకు ఇచ్చిన నిధులను తరువాయి 7లో..

# నిజాన్ని నిగ్గు తేల్చండి

- కుట్ర నేపథ్యాన్ని కేంద్రం పరిగణలోనికి తీసుకోవాలి!
- రాజకీయ వ్యవస్థలను చంద్రబాబు భ్రష్టు పట్టిస్తున్నారు!
- వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయ్ ప్రసాద్



విశాఖ సిటీ : జగన్‌పై దాడి కేసులో నిజాన్ని నిగ్గుతేల్చాలని, కేంద్ర ప్రభుత్వానికి చెందిన స్వతంత్ర్య దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ్ ప్రసాద్ డిమాండ్ చేశారు. మద్దిపాలెంలో గల పార్టీ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన హత్యాయత్నం వెనుక అసలు సూత్రధారులెవరో తేల్చాలంటే కేంద్ర దర్యాప్తు సంస్థతోనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని, ఈ నేపథ్యంలో కేంద్రం వెంటనే జోక్యం చేసుకుని ప్రత్యేక సంస్థలతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. జగన్‌పై హత్యాయత్నం జరిగిన విశాఖ విమానాశ్రయం భద్రతా పరిధి కేంద్రం ఆధీనంలో ఉందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరిపించలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే చెప్పారన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ వెంటనే కల్పించుకొని కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు విచారణను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఘటన జరిగిన తరువాత అదో చిన్న ఘటన అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించడం, పబ్లిసిటీ కోసమే చేశారంటూ డీజేపీ వ్యాఖ్యలు చేయడం కేసును నీరుగార్చే ప్రయత్నమేనని స్పష్టం చేశారు. అసలు విచారణ సవ్యంగా జరగటం లేదని మళ్ళ ఈ సందర్భంగా ఆరోపించారు. అసలు నిందితుడు శ్రీనివాస్‌కు ఏ ప్రాతిపదికన ఉద్యోగం తరువాయి 7లో..

### పేరం గ్రూపు సంస్థల్లో

# ఐటీ సోదాలు

**విశాఖతో పాటు**

**హైదరాబాద్, తిరుపతిలో తనిఖీలు**

Peram Group

విశాఖ సిటీ: ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయపన్ను శాఖ సోదాలు కొనసాగుతున్నాయి. సోమవారం గుంటూరులో తెదేపా నేత ఇంట్లో తనిఖీలు చేపట్టిన ఐటీ అధికారులు మంగళవారం పేరం గ్రూపు సంస్థల్లో సోదాలు చేస్తున్నారు. విశాఖతో పాటు హైదరాబాద్, తిరుపతిలో తనిఖీలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లోని మంజీరా మెజిస్టిక్ మాల్‌లోని పేరం గ్రూపు ప్రధాన కార్యాలయంతో పాటు తిరుపతిలోని హరిబాబు ఇల్లు, కార్యాలయాల్లో మొత్తం 9 బృందాలు సోదాలు చేస్తున్నాయి. పేరం గ్రూపునకు చెందిన జీజీఆర్ హౌసింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లోనూ తరువాయి 7లో..

# జగన్‌పై దాడి తెదేపా కుట్రే

**తెదేపా ఆరోపణల్లో నిజం లేదు .. హీరో శివాజీ పథకం ప్రకారమే చెక్కేశాడు**

**వైకాపా ఎమ్మెల్యే రోజా**



తిరుమల: ప్రతిపక్ష నేత జగన్‌పై జరిగిన దాడి ఘటన తెదేపా కుట్రేనని వైకాపా ఎమ్మెల్యే రోజా ఆరోపించారు. మంగళవారం ఉదయం ఆమె తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. దాడికి పాల్పడిన శ్రీనివాస్ కోటి రూపాయలతో భూమి కొనుగోలు చేసేందుకు బేరసారాలు ఆడాడని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి తెదేపా నేతలు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. తెదేపా నేతలు వెంటనే తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హీరో శివాజీ పథకం ప్రకారమే అమెరికాకు పారిపోయాడని రోజా ఆరోపించారు.

ముఖ్యమంత్రి, మంత్రుల తీరు చూస్తుంటే వెగటు వస్తోందని రోజా అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించలేకపోతున్న నేతలు దాడికి గురైన వారిపైనే వెటకారంగా మాట్లాడటం సరికాదన్నారు. జగన్‌పై దాడి జరిగిన గంటలోనే నిందితుడు జగన్ అభిమాని అని డీజీపీ చెప్పడం, ఫ్లెక్సీని విడుదల చేయడం వెనుక కుట్ర ఉన్నట్లు తెలుస్తోందని రోజా అన్నారు.

# నాకు వైద్యం వద్దు..

## అవయవాలు తీసుకోండి

**జగన్‌పై దాడి కేసు నిందితుడు శ్రీనివాసరావు**



విశాఖ సిటీ: వైకాపా అధినేత వైఎస్ జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో కత్తితో దాడిచేసిన నిందితుడు శ్రీనివాసరావును పోలీసులు కేజీహెచ్‌కు తరలించారు. మూడో రోజు అతడిని విమానాశ్రయ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్న సందర్భంలో చేతులు, ఛాతిలో నొప్పి ఉన్నట్టు అతడు చెప్పడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తొలుత స్థానిక వైద్యుడు దేవుడుబాబుతో వైద్య పరీక్షలు చేయించారు. బీపీ, షుగర్ సాధారణ స్థితిలోనే ఉన్నాయని, చాతిలో నొప్పి, చేతులు తిమ్మిరిగా తరువాయి 7లో..




# బాబు వ్యాఖ్యలు విడ్డూరం

- నీచమైన వ్యాఖ్యలు చేయాల్సిన ఖర్మ మాకు లేదు
- ఢిల్లీలో వైఎస్సార్ సీపీ నాయకులు



న్యూఢిల్లీ : 'చంద్రబాబు నాయుడు తన ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్‌తో అడ్డదిడ్డమైన మాటలు మాట్లాడిస్తున్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆయన కుటుంబ సభ్యులే హత్యాయత్నం చేశారని చెప్పిస్తున్నారు. అలిపిరిలో దాడి మావోయిస్టులు చేసింది కాదు.. భువనేశ్వరి చేయించారని ఎవరైనా అంటే ఒప్పుకుంటారా? అలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయాల్సిన ఖర్మ మాకు లేదు' అని వైఎస్సార్ సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వైఎస్సార్‌సీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డి, వరప్రసాద్, బొత్స సత్యనారాయణలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. పక్కా పథకం ప్రకారమే తరువాయి 7లో..



# విజయభాను సంపాదకీయం

## మనోభావాలు దెబ్బతినరాదు

శ్రీలంకలో ప్రజాస్వామ్యం పాదుకొంటున్నదని ఆశిస్తున్న తరుణంలో మళ్ళా సంక్షోభం తలెత్తడం ఆందోళన కలిగిస్తున్నది. శ్రీలంక అధ్యక్షుడు సిరిసేన మైత్రిపాల ప్రధాని విక్రమసింఘేను తొలిగించి అతడి స్థానంలో మహింద రాజపక్సేను నియమించారు. రాజ్యాంగం ప్రకారం ప్రధానిని తొలిగించే అధికారం దేశాధ్యక్షుడికి లేదు. పార్లమెంట్‌లో మెజార్టీ కోల్పోయినప్పుడే ప్రధాని పదవిని వదులుకోవలసి వస్తుంది. విక్రమ సింఘేనే ప్రధాని అని పార్లమెంట్ స్పీకర్ కారు జయసూరియ ప్రకటించారు. 225 మంది సభ్యులున్న పార్లమెంట్‌లో ఇప్పటివరకైతే విక్రమసింఘేకే మెజార్టీ మద్దతు ఉన్నదనే అభిప్రాయం ఉన్నది. పార్లమెంట్‌లో వెంటనే మెజార్టీ నిరూపించుకోవడానికి సిద్ధమని విక్రమసింఘే ప్రకటించారు కూడా. దీంతో దేశాధ్యక్షుడు సిరిసేన మైత్రిపాల వెంటనే పార్లమెంట్‌ను నవంబర్ వరకు సస్పెండ్ చేశారు. కొత్త ప్రధానికి అనుకూలంగా ఎంపీలను తిప్పుకోవడానికి వీలుగా కొంతకాలం వెసులుబాటు కల్పించాడని దీన్నిబట్టి స్పష్టమవుతున్నది. రాజపక్సే దేశాధ్యక్షుడిగా ఉన్నప్పుడు కరడుగట్టిన నియంతగా పేరు పొందాడు. తమిళులతోసాగిన పోరాటంలో దాదాపు 40 వేల మంది అమాయక ప్రజలను హతమార్చాడనే ఆరోపణలున్నాయి. దేశవ్యాప్తంగా పార్టీలో, ప్రభుత్వంలో తన బంధువర్గాన్ని భర్తీ చేసుకున్నాడు. పాత్రికేయులు మొదలుకొని అన్నివర్గాల వారిని భయకంపితులను చేశాడు. అనేకమంది అసమ్మతివాదులను కూడా హతమార్చాడు. చైనా కుట్ర మూలంగానే దేశాధ్యక్షుడు సిరిసేన ప్రధానిగా ఉన్న విక్రమసింఘేను తొలిగించి, ఆ స్థానంలో చైనా అనుకూలుడైన రాజపక్సేను నియమించాడనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. శ్రీలంకలో జరిగిన రాజ్యాంగ ఉల్లంఘన, తద్వారా తలెత్తిన రాజకీయ సంక్షోభం వెనుక దక్షిణాసియాలో, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో రాజకీయ ప్రాబల్యం కోసం సాగుతున్న అంతర్జాతీయశక్తుల ఘర్షణ కూడా కనబడుతున్నది. భారత్ చుట్టూరా ఉన్న దేశాలను తన ప్రాబల్యంలోకి తెచ్చుకోవాలన్న చైనా ఎత్తుగడలు ఈ సంక్షోభానికి దారితీశాయనవచ్చు. తాము ప్రాబల్యంలోకి తెచ్చుకున్న దేశాల్లో నిరంకుశ పాలనను నెలకొల్పడానికి చైనా ప్రయత్నిస్తున్నది. ఆయాదేశాల అభివృద్ధి కోసమంటూ అప్పులు ఇస్తున్నది. ఈ అప్పులు తీర్చలేక చిన్న దేశాలు చైనా చేతిలో పావులుగా మారవలసిన పరిస్థితి. చైనా దుందుడుకుగా దూసుకువస్తున్నదని తెలిసి కూడా భారత్ ప్రజాస్వామ్య ప్రభుత్వాల బలోపేతానికి ప్రయత్నించక పోవడం నరేంద్ర మోదీ విదేశాంగ నీతిలోని లోపమనే అభిప్రాయం కలుగుతున్నది. ఒకప్పుడు మాల్దీవ్స్ మొదలుకొని నేపాల్ వరకు చుట్టూరా దేశాలకు భారత్‌తో స్నేహ సంబంధాలుండేవి. కానీ క్రమంగా ఒక్కొక్కటి చైనా ప్రాబల్యంలోకి పోవడం గమనించవలసిన విషయం. నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దక్షిణాసియాలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడటం గమనార్హం. మాల్దీవుల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజాతీర్పు చైనా అనుకూల నాయకుడికి వ్యతిరేకంగా రావడం కొంత ఊరట కనిపిస్తున్నది. అయితే ఇంకా అక్కడ అధికార మార్పి డి జరుగలేదు. కొద్దికాలం కిందట మాల్దీవుల ప్రభుత్వం అడ్డుదీవుల నుంచి భారత్ హెలికాప్టర్లను వెనుక్కు తీసుకోవాలని కోరింది. సీషెల్స్ దేశం కూడా భారత్ చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టు ను రద్దుచేసింది. మారిషస్‌లో భారత్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరుగుతున్నాయి. అమెరికా, చైనా దేశాల మాదిరిగా తమకు వలసవాద ప్రయోజనాలు లేవని భారత్ స్థానికులను ఒప్పించలేకపోతున్నది. చారిత్రకంగా భారత్‌తో బలమైన సంబంధాలున్న నేపాల్‌లో కూడా చైనా అనుకూల ప్రభుత్వం ఏర్పడ్డది. నేపాల్‌లో భారత ప్రాబల్యాన్ని దెబ్బకొడుతున్న చైనా కొత్తగా టూ ప్లస్ వన్ వ్యూహాన్ని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన ప్రకారం- నేపాల్‌తో సంబంధాల విషయంలో చైనా, భారత్ కలిసి ఒప్పందానికి వస్తాయి. చూడటానికి ఈ ప్రతిపాదన కలిసి నడుద్దామనే రీతిలో ఉంటుంది. కానీ భారత్ విదేశాంగ విధానాన్ని చైనా నిర్ణయించే స్థితిని సృష్టిస్తుంది. ఇంతకాలం నేపాల్‌తో భారత్ సంబంధాలు అత్యంత సన్నిహితంగా ఉండేవి. నేపాల్ మరోదేశంతో సంబంధాలు పెట్టుకోవాలన్నా భారత్ మనోభావాలు దెబ్బతినకుండా చూసేది. అటువంటిది ఇప్పుడు నేపాల్‌తో భారత్ సంబంధాలను తానే నిర్ణయించాలని చైనా అనుకుంటున్నది. ఈ ప్రతిపాదన నేపాల్ విషయంలో చేసినప్పటికీ, ఈ విధంగా భారత్‌తో సహా దక్షిణాసియా అంతటిని తన ప్రాబల్యంలోకి తెచ్చుకోవాలనేది చైనా ఎత్తుగడ. దక్షిణాసియాలో తన ప్రాబల్యాన్ని కాపాడుకోలేని భారత్ అమెరికా సూచనల మేరకు దక్షిణ చైనా సముద్రం వివాదంలో తలదూర్చడం వ్యూహాత్మక తప్పిదమా అనేది ఆలోచించాలె.



విశాఖ దక్షిణ నియోజకవర్గం 26 వ వార్డులో ప్రసాద్ గార్డెన్స్ వీధిలో జరిగిన దుర్గాలమ్మ మహా అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని విచ్చేసిన భక్తులందరికీ ప్రసాదం పంచుతున్న విశాఖ నగర యువజన అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ గారు.ఈ కార్యక్రమంలో చిట్టిబోయిన విజయ్, బండి దేవుడు, నగేష్,దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# దాడిలో నిజాలు వెలికి తీయాలి

## విష్ణువర్ధన్ రెడ్డి, ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు

జగన్ పై దాడి జరుగుతుందని రెండు నెలల కిందనే చెప్పిన వ్యక్తిని ఎందుకు సాక్షిగా చేర్చలేదు. ఆపరేషన్ గరుడ అనేది టీడీపీ సృష్టి. ఆపరేషన్ గరుడ పై నిజాలు వెలికి తీయాలని రెండు నెలల క్రితమే బీజేపీ ఫిర్యాదు చేసిన రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహించింది. శివాజీ ని భద్రత బలగాలు అదుపులోకి తీసుకోని నిజానిజాలు బయటకు తీసుకురావాలి. సీఎంపైనే దాడి జరుగుతుందని రెండురోజుల క్రితం శివాజీ చెప్పారు.ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. ఛార్జ్ షీట్ లో శివాజీ పేరు లేకుండా చేయడం అనుమానాలకు తావు ఇస్తుంది. ఉద్దేశ్యపూర్వకంగానే రాష్ట్ర ప్రభుత్వం నిందితులను కాపాడుతుంది. కడప ఉక్కుపరిశ్రమ రాకుండా అడ్డుపడిన టీడీపీ కి ధర్మపోరాట దీక్ష చేసి హక్కు లేదు.



కేంద్ర హోంమంత్రి రాజ్ నాథ్ సింగ్ ని కలిసిన బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్, ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పి.రఘురాం ఇతర బీజేపీ నేతలు.

మాధవ్, బీజేపీ ఎమ్మెల్సీ తిట్లీ తుపాను బాధితులను ఉదారంగా ఆదుకోవాలని విజ్ఞప్తి. సానుకూలంగా స్పందించిన రాజ్ నాథ్ సింగ్. కేంద్ర బృందం వేసిన అంచనా ను ఆమోదిస్తామని హామీ. ఇతర మంత్రుత్వ శాఖల నుంచి అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తానన్నా కేంద్ర హోంమంత్రి. సహాయక చర్యలను ప్రధాని అడ్డుకుంటున్నారంటూ సీఎం చేసిన వ్యాఖ్యలు అర్థరహితం.

ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలనే తలంపే కనిపిస్తుంది.

## ముషిడిపల్లి పథకం వార్డులకు ప్రత్యామ్నాయ మార్గాల్లో నీటి సరఫరా



విజయనగరం : ముసిడిపల్లి పథకం పరిధిలోని వార్డులకు సంబంధించి త్రాగునీటి సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముసిడిపల్లి పథకం పరిధిలోని వార్డులకు ప్రత్యామ్నాయ మార్గాల్లో త్రాగునీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటర్ కనెక్షన్ ద్వారా ముసిడిపల్లి పరిధిలోని తొమ్మిదివార్డులకు మంగళవారం చంపావతి నీటిని కుళాయిలు ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు. కొత్తపేట వాటర్ ట్యాంకు నుండి ఇంటర్ కనెక్షన్ ద్వారా కొత్త అగ్రహారం ట్యాంకునకు నీటిని సరఫరాచేసి కొళాయిలు ద్వారా నీటిని సరఫరా చేసామన్నారు. అలాగే కొత్త అగ్రహారం నుండి కంటోన్మెంట్ ట్యాంకునకు, కంటోన్మెంట్ ట్యాంకు నుండి బాలాజీనగర్ ట్యాంకునకు బూస్టర్స్ ద్వారా నీటిని తరలించి ఆయా పరిధిలోని ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

అలాగే వి.టి.అగ్రహారం వద్ద మూడు బోర్లుద్వారా ట్యాంక్‌కు నీటిని పంపింగ్‌చేసి ప్రజలకు కొళాయిలు ద్వారా ఆ ప్రాంతంలో సరఫరా చేయడానికి పైలెట్ వాటర్ స్కీమ్‌ను సిద్ధం చేస్తున్నా మన్నారు. అలాగే వుడా కాలనీ పరిధిలో కొత్తగా ఆరు బోర్లను వేయించి పైలెట్ ప్రాజెక్టు ద్వారా అక్కడున్న ట్యాంకులు ద్వారా నీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. మిగిలిన వార్డుల్లో ట్యాంకర్లు ద్వారా త్రాగునీటిని పంపిణీ చేస్తున్నామన్నారు. పట్టణంలో సుమారు 10 వరకు ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. గతంలో ఇచ్చినట్లు రోజు తప్పించి రోజు కాకుండా రెండు రోజుల వ్యవధిలో కొళాయిలు ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటు న్నామన్నారు. కొంతమంది కొళాయిలకు మోటార్లు ఏర్పాటు చేసి నీటిచౌర్యానికి పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. గురువారం ఈవిధంగా చేస్తున్న ఐదు మోటార్లును సీజ్ చేయడం జరిగిందన్నారు. నీటి చౌర్యానికి పాల్పడుతున్న ఆ ఇళ్లను కమర్షియల్ పరిధిలోకి తీసుకునివచ్చి అధిక పన్నులు వేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నీటిచౌర్యానికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. పురపాలక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో నెలకొన్న త్రాగునీటి ఇబ్బందులను దృష్టిలోపెట్టుకుని ప్రజలందరూ పొదుపుగా నీటిని వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. జివిఎంసి అధికారులతో మాట్లాడి త్రాగునీటిని తేవడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు.

ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులను పరిష్కరించడానికి చిత్తశుద్ధితోపనిచేస్తున్నామన్నారు. మున్సిపల్ అధికారులకు చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఎమ్మెల్యే మీసాల గీత పూర్తి స్వేచ్ఛను ఇచ్చారన్నారు.

ఖర్చులకు వెనుకాడవద్దని సమస్య పరిష్కారమే ధ్యేయంగా పనిచేయమని సూచించారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## పరస్పర సహకార భావం

లోకం కేవలం మనిషి కోసం
మాత్రమే సృష్టించబడలేదు
అన్ని ప్రాణులకు సమాన హక్కు
అన్నింటికీ ఒకతే ఆధారభూతమైనది
సర్వం చక్రవర్తి వంటి
మానవుల అజ్ఞాన జనిత ప్రవర్తన
ప్రాణకోటికి అనర్థం
నియంత్రనకర్త మనైషి
కాటువేసే కనురెప్ప ప్రవర్తన
ప్రకృతి వనరులన్నింటినీ
ఏకపక్షంగా స్వాహా
సర్వ ధర్మ నిరతికి
పరస్పర ఆధార విధానానికి త్రిలోదకాలు
పరోపకారం కావాలి సహజ జీవన విధానం

... కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

# పంచాంగం

| మాసం : ఆశ్వయుజ; తిథి :సప్తమి ఉ.11.57; పుష్యమి రా.తె.3.55; మ.వ.12.59ల 2.28. | బుధవారం 31-10-2018 |
|---|---|

**మేషం** : ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టు బడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివా హితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తు తాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.

# జగన్ హత్యాయత్నం కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి

## ధ్వజమెత్తిన వైసీపీ మహిళా నాయకులు



విశాఖపట్నం: రాష్ట్ర ప్రతిపక్షనేత, వైఎస్ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు విషయంలో నిజాలు నిగ్గు తేల్చేందుకు థర్డ్‌పార్టీ న్యాయ విచారణ జరిపించాలని, దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ డిమాండ్ చేశారు. జగన్‌పై జరిగిన హత్యాప్రయత్నంకు నిరసనగా వైయస్‌ఆర్‌సీపీ జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జివియంసి గాంధీ విగ్రహం ఎదుట వైసీపీ మహిళా నాయకులు వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నల్లచీరలు ధరించి వైసీపీ మహిళలు నిరసన తెలిపారు. టీడీపీ కుట్ర రాజకీయాలను ఖండిస్తూ ప్లకార్డులతో రోడ్లపై బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గరికిన గౌరీ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగితే మానవత్వం వున్న వారంతా సానుభూతి చూపారని, అనేక మంది పరామర్శించారని, అయితే ఇంతటి బాధల్లో వున్నప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తుందన్నారు. ఘటన జరిగిన వెంటనే తక్షణమే విచారణ చేపట్టకుండా ఆపరేషన్ గరుడా అని, వైసీపీ వాళ్ళే ఈ సంఘటన చేశారని పూటకో మాట మారుస్తూ చంద్రబాబునాయుడు ఆ పార్టీ నాయకులు ప్రకటనలు చేయడం విచారకరమన్నారు. ఈ సంఘటన పై కేంద్రం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తగు న్యాయం జరగకుంటే రాష్ట్రస్థాయిలో ఆందోళన ఉధృతం చేస్తామని గరికిన గౌరీ హెచ్చరించారు. వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లా మహిళా అధ్యక్షురాలు, అనకాపల్లి పార్లమెంటరీ సమన్వయకర్త వరుదు కల్యాణి మాట్లాడుతూ అసలైన దోషులను బయటకు రాకుండా చేస్తున్న ప్రయత్నాలు బయటపడుతున్నాయన్నారు.

వైసీపీ విశాఖ పార్లమెంటరీ పార్టీ మహిళా అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ముడసర్లోవలో వెలగపూడి రామకృష్ణబాబు కోళ్ళ పందానికి కత్తికి కట్టేందుకు నిందితుడిని తీసుకొచ్చారని వినికిడి వుందని చెప్పారు. ఈ హత్యాయత్నంలో ఖచ్చితంగా టీడీపీ హస్తం వుందని తేటతెల్లమైందన్నారు. టీడీపీ మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. భీమిలి సమన్వయకర్త అక్రమాణ విజయనిర్మల మాట్లాడుతూ



రాష్ట్రంలో ప్రతిపక్ష నేతకే భద్రత లేకపోతే సామాన్యులకు ఏ విధంగా న్యాయం జరుగుందని ప్రజలు సందేహపడుతున్నారన్నారు. కుట్రపూర్వకంగా జరిగిన ఈ సంఘటనపై దోషులకు శిక్షపడాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వంగపండు ఉషా, గెడ్డం ఉమా, శ్రీదేవి, రమణి, యువశ్రీ, శిరీషా, నిర్మలారెడ్డి, దమయంతి, రాధ, మధులత, పద్మ, రమాదేవి, రమణి, జోషీల, కృప, స్వర్ణ, సాగరిక, స్వర్ణ, యువశ్రీ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# అఖండ భారత నిర్మాత సర్దార్ పటేల్

### - లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ

విజయనగరం: అఖండ భారత నిర్మాత సర్దార్ పటేల్ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. 31న సర్దార్ పటేల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం పట్టణశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో ఫోర్ట్‌సిటీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పరిపాలనా దక్షత, రాజనీతిజ్ఞతల మేలుకలయిక పటేల్ అని, బార్డోలీ రైతు ఉద్యమం విజయవంతంగా నడిపిన నాటినుండి పటేల్‌ను సర్దార్ పటేల్ అని పిలవడం ప్రారంభించారని అన్నారు. గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ( కర్నూలుకు చెందిన ) కె చంద్రశేఖర కల్కుర మాట్లాడుతూ 28 రాష్ట్రాల నుండి 139 మెట్రిక్ టన్నుల ఇనుము సేకరించి గుజరాత్‌లో సర్దార్ సరోవర్ డ్యామ్ సమీపంలో సుమారు 6 వందల అడుగుల ఎత్తుతో నిర్మించిన విగ్రహం కోసం 33నెలల పాటు శ్రమించి 250 మంది ఇంజనీర్లు 3700 మంది కార్మికులు శ్రమించారని, ఈ విగ్రహం మన దేశఖ్యాతిని ఇనుమడింప చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తొలుత పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

DMK ITI (p)
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

# జిల్లా అభివృద్ధి పథకాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతీ అధికారిపై ఉంది

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం : జిల్లా అభివృద్ధి పథకాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్న పథకాల తీరు తెన్నులపై శాఖలవారీగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25, 26 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి సూచికలపై కలెక్టర్ల సదస్సును నిర్వహించాలన్నారు. ఇక నుండి అన్ని శాఖలపైన దృష్టి పెట్టి సమీక్షిస్తున్నారని, కాబట్టి ఇంకుడు గుంటలు, ఘనవ్యర్థాల నిర్వహణ పనులను క్యాంపైన్ మోడ్‌లో డిసెంబరు నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రతి గురువారం గ్రామదర్శినిలో ప్రత్యేకాధికారులు పనుల పురోగతిపై పర్యవేక్షిస్తూ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్స్ సక్రమంగా అమలు జరిగేలా చూసి వచ్చే నెలలో జరిగే కలెక్టర్ల సదస్సుకు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా కొత్త రేషన్‌కార్డుల పంపిణీకి సిద్ధం చేయాల్సిందిగా జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, మైనార్టీల వర్గాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు, బ్యాంకు లింక్ స్కీమ్‌లు తదితరాలను ఆలస్యం చేయకుండా అందజేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్‌టిఆర్ గ్రామీణ, పట్టణ గృహ నిర్మాణాలను త్వరితగతిని పూర్తి చేయాల్సిందిగా హౌసింగ్ శాఖాధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా చూడాల్సిందిగా ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. ఓడిఎఫ్ ప్లస్‌కు సంబంధించి మండల ప్రత్యేకాధికారులు పనులను వేగవంతం చేయాల్సిందిగా, ఇంకుడు గుంటలు పనులను పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించి నిర్దేశించిన పనులను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ రామశాస్త్రి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎకో ఫ్రెండ్లీ దీపావళిని జరుపుకోవాలి

### జిల్లా ఎస్పీ జి.పాలరాజు, ఐ.పి.ఎస్.,



విజయనగరం: పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించకుండా ఉండే విధంగా దీపావళి పండుగను ప్రతీ ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ జి. పాలరాజు మంగళవారం పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏస్పైర్ మరియు సేవ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన "గ్రీన్ దివాలీ ...సేఫ్ దివాలీ" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ జి. పాలరాజు గారు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ శ్రీ జి. పాలరాజు మాట్లాడుతూ దీపాలంకరణలతో, మిఠాయిలతో దీపావళి పండుగని కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రణాళికాధికారి డా॥ ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ మాట్లాడుతూ ా దీపావళి సందర్భంగా ప్రతీ సంవత్సరం పర్యావరణం చాలా వరకు పాడువుతోందని, సల్ఫర్‌డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్,ఫాస్పరస్, లెడ్ వంటి అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు వాతావరణంలోకి విడుదలవ్వడం బాధాకరమన్నారు. ఈ రసాయనాలు ప్రజల ఆరోగ్యానికి హాని కలుగజేస్తున్నాయన్నారు. బాంబుల వల్ల, బాణాసంచా పేలుడు వల్ల కంటి చూపు పోవడం, చేతులకు, కాళ్ళుకు గాయాలవ్వడం, చనిపోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా వృద్ధులు, పిల్లలు, రోగులు మితిమీరిన ప్రేలుళ్ళతో భయోత్పాతానికి గురవుతున్నారన్నారు.

కావున, ప్రజలంతా ఈ దీపావళికి పర్యావరణానికి పరిరక్షిస్తూ దీపావళిని నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ప్రణాళికాధికారి ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ, ఏస్పైర్ కార్యదర్శి గోటేటి హిమబిందు, స్పెషల్ బ్రాంచ్ సిఐ జి. రామకృష్ణ, నిస్సార్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## కోట్లాది విలువైన జీవిఎంసీ స్థలాలను రక్షించండి



అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలో కొణతాల వారి వీధిలో సర్వే నెంబరు 497లో ఉన్న జివిఎంసి స్థలాన్ని రక్షించకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం హెచ్చరించారు. అక్కడ గల ఆ స్థలాన్ని ఒక వ్యక్తి ఆక్రమించి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని స్థానికులు ఫిర్యాదు చేయగా మంగళవారం ఉదయం ఆయన ఆ ప్రాంతంలో పర్యటించారు. అక్కడ సర్వే నెంబరు 497 లో గల సుమారు 16 సెంట్ల మున్సిపల్ స్థలం సామూహిక బహిర్భూమి స్థలంగా రికార్డుల్లో నమోదైందన్నారు. అయితే ఒక వ్యక్తి ఆ స్థలాన్ని ఆక్రమించి 30 సంవత్సరాలుగా అనుభవిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పైగా ప్రభుత్వ భూమిలో ఉన్న బోరు బావి వద్దకు కూడా ప్రజలను వెళ్లనివ్వడం లేదన్నారు.

సీతారాం పర్య టనపై స్పందించిన జివిఎంసి అధికారులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం సీతారాం జోనల్ కమిషనర్ రామును కలిసి పరిస్థితిని వివరిం చారు. సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని సీతారాం తెలిపారు.

## పరవాడలోయదేచ్ఛగా గుట్కా విక్రయాలు

### లంకెలపాలెం,పోలిపల్లిజంక్షన్‌లో కిరణా యాజమానులే సూత్రదార్లు, పాత్రదార్లు

### గుట్కా దిగుమతి శివుడుకే ఎరుకా?

పరవాడ:పరవాడ మండలములో గుట్కా విక్రయాలు యదచ్ఛగా జరుగుచున్నాయి. ఈ గుట్కా ఎక్కడ నుంచి దిగుమతిఅవుతుందో అశివుడుకే ఎరుకా. రాష్ట్రప్రభుత్వము గుట్కా విక్రయాలును నిషేదించింది.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గుట్కాపరిశ్రమలను కూడా మూసివేయాలని అనుమతులును జారీ చేసింది.అయితే గుట్కా విక్రయాలు జోరు ఏమాత్రము తగ్గడము లేదు.గుట్కా వ్యాపారము పై నిషేదము వున్నా పరవాడ మండలములో లంకెలపాలెం,దీపాంజలి నగర్ ,పోలిపల్లి జంక్షన్లు ,పరవాడ, చీపురుపల్లి తథితరప్రాంతాల్లోగుట్కా విక్రయాలు మూడుపువ్వులు అరుకాయాలుగా వెలుగుపోతుంది.ఈ గుట్కా విక్రయాలుకు లంకెలపాలెం,పోలిపల్లి జంక్షన్ ,దీపాంజలినగర్ లో కిరణా యాజమానులే పాత్రదారులు, సూత్రదార్లు అనివిమర్శులు వినిపిస్తున్నాయి. ఈగుట్కా వినియోగము వల్ల యువత చెడువ్యసనాలుకుబానిస అవ్వటము వలన అనారోగ్యము బారిన పడేవారి సంఖ్య రోజు రోజుకి పెరుగుపోతుంది.

ప్రభుత్వ సాధనాలు ద్వారా గుట్కా వినియోగము వలన కలిగే ప్రయో జనాలు వివరించినప్పటికీ క్షేత్ర స్థాయిలో గుట్కా విక్రయాలు యదేచ్ఛగా జరుగు చున్నాయి. ఇక్కడ ఇంత తతంగము జరుగు చున్నా అదికార్లు మాత్రము నిమ్మకునీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శులు వినిపిస్తున్నాయి. గుట్కా వాడకము వలన చీగుళ్ళు వ్యాదితోపాటు శరీరములో ఏబాగానికి అయినసరే క్యాన్సర్ సోకే అవ కాశాలు ఎక్కువుగావున్నాయిని వైద్య నిపుణులు చేప్తున్నారు. ఇప్పటికైనా సంబం దిత అధికార్లు స్పందించి ఈగుట్కావ్యాపారానికి అడ్డు కట్టవేయాలనిపలువురు కోరుతున్నారు.

## బాపూజీ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో

# వనసమారాధన



విశాఖపట్నం : బాపూజీ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆరిలోవ జోన్ వారు వనసమారాధన కార్యక్రమంలో ముడసర్లోవ పార్కులో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంవివి సత్యనారాయణ, తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. శ్రీనివాస్ వంశీకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి సీఎం అయితే ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు వస్తాయని, నాయీ బ్రాహ్మణుల జీవితంలో కొత్త వెలుగులు వస్తాయని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచించే వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గొలగాని శ్రీను, రౌతు శ్రీను, పొట్నూరి శ్రీను, గురుమూర్తి, నల్లబిల్లి సత్యనారాయణ, ఎర్రవరపు సత్యనారాయణ, నాయీ బ్రాహ్మణ కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిక్కాల విజయ్ బాబు ఆధ్వర్యంలో స్థానిక గంటా విడిది కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి లో అభివృద్ధి పనులు గురించి చర్చించారు. పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. మాజీమంత్రి ఆర్.ఎస్.డి.పి అప్పలనర్సింహరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో టీడీపీ ప్రభుత్వం ముందు ఉందని అన్నారు. భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడానికి ఈ సమన్వయ కమిటీ అంటే నియోజకవర్గంలో సమస్యలను గుర్తించడమేననీ తెలిపారు. టీడీపీ విజయానికి కార్యకర్తల కృషి ఎంతో అవసరం కానీ కార్యకర్తలనూ నాయకులు గుర్తించి వారి అవసరాలు తీర్చి తే వారు కష్టపడి పనిచేయ గలరనీ అన్నారు.

ఇంకా ఈ సమావేశంలో డి.ఎల్.డి.ఎ చైర్మన్ గాడు వెంకటప్పడు,ఎ.ఎం.సి చైర్మన్ కోరాడ నాగభూషణం,గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర నాయుడు, ఎం.పి.పి లు,జడ్పీటీసీ లు, పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు,మాజీ సర్పంచ్ లు,ఎం.పిటిసి సభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఇబ్బందులు

## పరిష్కరించడానికి కృషి చేయండి

### అధికారులకు సూచించిన ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం : పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి ఇబ్బందులను పరిష్కరించడానికి కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మీసాల గీత సూచించారు. పట్టణంలో త్రాగునీటి ఇబ్బందుల దృష్ట్యా మంగళవారం ఎమ్మెల్యే మీసాల గీత తన స్వగృహంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో త్రాగునీటి సమస్య గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమృత పథకం ద్వారా గడిగెడ్డ నుండి చంపావతికి నీటిని తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఇంటర్ కనెక్షన్ ద్వారా ముసిడిపల్లి పరిధిలోని వార్డులకు చంపావతి నీటిని కొళాయిలు ద్వారా సరఫరా చేయాలని సూచించారు. అవసరమైన మేరకు ట్యాంకర్లను సిద్ధం చేసి నీటిని సరఫరా చేయాలని సూచించారు. అలాగే డమస్టిక్ పర్పస్‌లో విజయనగరం పట్టణానికి నీటిని సరఫరా చేయడానికి జివిఎంసి అధికారులతో చర్చించాలని సూచించారు. పట్టణ ప్రజల త్రాగునీటి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి జివిఎంసి ద్వారా నీటిని తేవడానికి ప్రయత్నం చేస్తానని అధికారులకు ఎమ్మెల్యే తెలియజేశారు. అలాగే మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు సూచించిన విధంగా పట్టణంలోని బోర్లను పరీక్షించి, త్రాగునీటికి ఉపయోగపడే బోరుబావులను గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ శ్రీనివాసరావు, ఇఇ గణపతిరావు, మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు మత్స్యరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తాం

### ప్రధాన దేవాలయాల ఉద్యోగులసంఘం అధ్యక్షుడు డి వి యస్ రామరాజు (హరి )

సింహాచలం : రాష్ట్ర ప్రధానదేవాలయాల్లో ప్రాంతీయ సంయుక్త కమీషనర్ కేడర్ దేవాలయములకు భక్తులు పెరిగిననందున ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా భక్తులు అవసరాలు మెరుగుపరుచుటకై గత పదిసంవత్సరములగా పెండింగులో ఉన్న ఏడు ప్రధాన దేవాలయాల్లో వివిధ క్యాడర్లో 115 పోస్టులు మంజూరుచేసిన దేవాదాయ కమీషనర్ శ్రీమతి ఎం.పద్మకి హృదయ పూర్వక కృతజ్ఞతులు అని దేవాలయ ఉద్యోగుల తరుపున ప్రధాన దేవాలయాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డి వి యస్ రామరాజు (హరి) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి పదోన్నతులు కల్పించినందుకు ఉద్యో గులు హర్షం వ్యక్తంచేస్తున్నారని నూతన బాధ్యతలతో మరింత కష్టించి అంకిత భావంతో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## ఆధ్యాత్మికచింతన అవసరం: ఎమ్మెల్సీ కోలగట్ల



విజయనగరం : సనాతన ధర్మాన్ని, సంప్రదాయాలనికాపాడుతూ ఆధ్యాత్మిక చింతనతో రాజగిరి బంగారమ్మతల్లి ఆశీసులు పొందుతున్న భక్తులంతా ధన్యులని ఎంఎల్‌సి.కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం పాతదుప్పాడ గ్రామంలో వేంచేసియున్న బంగారమ్మ జాతర మహోత్సవాల్లో అనుపు ఉత్సవానికి ఆయన విచ్చేశారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం కలశ కుంభంతో స్వాగతం పలికి స్వామిని ఆశీర్వదించారు. అనంతరం ప్రత్యేక పైజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మోక్ష ప్రదాయిని అమ్మవారని ఆమె ఆశీర్వ చనాలు అందరికీ కలగాలని కాంక్షించారు. ఆలయ కమిటి సేవలను కొనియాడారు. ఈ ఉత్సవంలో సీనియర్ కౌన్సిలర్ ఎస్.వి.వి.రాజేష్, కరణం రమణారావు, 26వ వార్డు నాయకులు బి.రెడ్డి, డిమ్సరాజు, దాసు, జి.ఈశ్వరరావు, శ్రీకాంత్, రాజ శేఖర్, సుధీర్, అభిషేక్, ఎం.సత్యనారాయణ, ఆలయ అధ్యక్షులు రమణ, సభ్యులు ఉమ, ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర కాలం గడిచినా పరిశ్రమలు రావా..




కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలోని రమణక్కపేట గ్రామంలో రామాలయం వద్ద మంగళవారం అఖిలపక్ష పార్టీ నాయకులు ఎస్సి జడ్ లో భూమి కోల్పోయిన రైతులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా పిఠాపురం వైకాపా పార్టీ నాయకులు పెండెం దొరబాబు ఎస్సి జడ్ పోరాట సమితి రైతులకు అండగ నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఈ ఎస్సి జడ్ ను సందర్శించి మీకు చాలా అన్యాయం జరిగిందని మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పరిశ్రమలు రాని ఈ భూముల్లో తక్షణమే మీరు ఏరువాక చేపట్టాలని ఆదేశించారు. ఐదు సంవత్సరాలు దాటిన తర్వాత ఇక్కడ పరిశ్రమలు రాకపోతే వెంటనే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలి కానీ రాష్ట్ర, కేంద్ర, ప్రభుత్వాలు అన్నం పెట్టే రైతును నిలువునా దోచుకుంటున్నాయి. భూములు పోయి పరిశ్రమలు రాక ఇక్కడి ప్రజలు ఏ విధంగా జీవించాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంకల్ప యాత్రలో వైకాపా అధినేత వైఎస్ జగన్ ఇక్కడికి వచ్చినప్పుడు కొందరు ఈ ఎస్సి జడ్ భూములు జగన్ సొంతమని ఆరోపణలు చేశారు. దానికి స్పందించిన జగన్ ఈ భూములు నావే అయితే మీరే తీసుకోండి అని తెలిపారు. ఇచ్చిన హామీలు మర్చిపోయిన చంద్రబాబు త్వరలోనే రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు దువ్వ శేషు బాబ్జి, జిల్లా సిపిఎం కార్యదర్శి కూరాకుల సింహాచలం, చింత సూర్యనారాయణమూర్తి , రైతు సంఘం నాయకులు తిరుమల శెట్టి నారాయణ స్వామి, మండల వైకాపా నాయకులు ఆనాల సుదర్శన్ జ్యోతుల బాబులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విజయాబ్యాంక్ ఆవిర్భావ దినోత్సవం



నర్సీపట్నం : విజయా బ్యాంకు ఆవిర్భావ దినోత్సవాన్ని నర్సీపట్నం బ్రాంచిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ బలిజిరెడ్డి ధనుంజయ్ విలేకర్లతో మాట్లాడారు. విజయా బ్యాంకును 1931లో స్థాపించారని, నేటికి 87 ఏళ్లు పూర్తి చేసుకుందన్నారు. అప్పట్లో అట్టావర బాలకృష్ణశెట్టి విజయా బ్యాంక్‌ను స్థాపించగా, ముల్కిసుందర్‌రామ్‌శెట్టి బ్యాంకు వ్యాపారాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. వారి ఇరువురి కృషి ఫలితంగా భారతదేశంలో 2,133 బ్రాంచ్‌లు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. ఇప్పటికి 3లక్షల కోట్ల రూపాయలు వ్యాపారం జరిగిందన్నారు. నేడు విజయా బ్యాంక్ అతి పెద్ద బ్యాంక్‌గా అవతరించిందన్నారు. సెప్టెంబర్ నెల చివరికి నిరర్ధక ఆస్తులు(ఎన్‌పిఎ) అతి తక్కువగా 3.81శాతం నమోదైందన్నారు. బ్యాంకు విధివిధానాలు ఇతర బ్యాంకులకు భిన్నంగా ఉండటంతో పాటు కస్టమర్లకు మెరుగైన సేవలు అందజేయడంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో విజయా బ్యాంక్ శాఖలు అభివృద్ధి పదంలో నడుస్తున్నాయన్నారు. బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీపై సకాలంలో తక్షణమే రుణాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అపర్ణ, క్లర్క్ రవి, సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

### కళ్ల ఆపరేషన్ వృద్ధులకు

# నాగు అనూరాధ దంపతుల ఆసరా

## కళ్లద్దాలు, పండ్లు పంపిణీ



విశాఖ సిటీ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో 37వ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు పర్యవేక్షణలో వార్డులోని ఇందిరానగర్, బర్మా కాలనీ వద్ద సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రాథమికంగా కంటి సమస్యలను గుర్తించి చికిత్స చేపట్టారు. సమస్య తీవ్రతను బట్టి వేపగుంటలో ఉన్న శంకర్ ఫౌండేషన్‌లో కంటి ఆపరేషన్లు నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం కంటి చికిత్సలు చేయించుకున్న వారి బాగోగులు తెలుసుకునేందుకు వైఎస్ఆర్ సీపీ సిటీ జనరల్ సెక్రటరీ బొడ్డేటి అనూరాధ, 37వ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు) శంకర్ ఫౌండేషన్‌కు చేరుకుని కంటి చికిత్స చేయించుకున్న వారిని పరామర్శించారు. వారికి కంటి అద్దాలు, పండ్లు పంపిణీ చేసి మున్ముందు ఆరోగ్య సమస్యలుంటే తమను సంప్రదించాల్సిందిగా వృద్ధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళా అధ్యక్షురాలు పద్మ, పాలమరశెట్టి గోపి మరియు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

### గాజువాకలో జనసేన పార్టీ

# భారీ జెండా ఆవిష్కరణ



గాజువాక: పాతగాజువాక కూడలిలో జనసేనపార్టీ నాయకులు గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో జనసేనపార్టీ 60అడుగుల భారీ జెండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారీఎత్తున జనసేనా పార్టీ శ్రేణులు ఆనందోత్సవాలలో మునిగి తేలారు. ఈ సంధర్భంగా జనసేనపార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతుందని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రప్రభుత్వం పై ద్వజమెత్తారు. రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందించి, పారదర్శకతతో కూడిన పాలన అందించేది ఒక జనసేనాపార్టీయే అని అన్నారు. అందుకే ప్రజలు జనసేనాకు మద్దతు పలుకుతున్నారని, పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో యువత తప్పక పాల్గొని తమ పార్టీకి ఓటు వేసి అధికారపీఠమెక్కించాలని కోరారు. 18సం. నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కోరారు. జనసేనా కార్యకర్తలు, మెగా అభిమానులు జనసేనాపార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజలవద్దకు తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనానాయకులు మేడిశెట్టి విజయ్, నందికోళ్ళ కొండలరావు, కర్రి, దినేష్, విహార్, చందు, మూర్తి, రాము, జాగారపు శ్రీను, పోలారౌతు వెంకటరమణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారమే జగన్‌పై హత్యాప్రయత్నం

## ప్రత్యేక దర్యాప్తు సంస్థతో విచారణ చెయ్యాలి

## కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు



పెద్దాపురం: వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపక్ష నేత జగన్మోహన రెడ్డిపై జరిగిన హత్యా ప్రయత్నం పక్కా ప్రణాళికతో జరిగిందని, ఇది అధికార పార్టీ పన్నిన కుట్రలో భాగమని పెద్దాపురం వైఎస్ఆర్‌సిపి కో ఆర్డినేటర్ దావులూరి దొరబాబు అన్నారు.

మంగళవారం మధ్యాహ్నం స్థానిక వైభవ కాంప్లెక్స్‌లో గల వైఎస్ఆర్‌సిపి కార్యాల యంలో ఆయన విలేఖర్లతో మాట్టాడుతూ జగన్‌పై జరిగిన హత్యా ప్రయత్నం అధికార పార్టీ వారి అసత్యాలకు, ఆరోపణలకు హద్దులేకుండా పోయిందిన జరిగిన దాడిని ఖండించవలసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డి.జి.పి. చేసిన వ్యాఖ్యలతో జగన్‌పై ప్రణాళిక ప్రకారమే హత్యా ప్రయత్నం చేశారని దొరబాబు అన్నారు. ప్రతపక్షనేతపై జరిగిన దాడిని ముఖ్యమంత్రి ఖండించకపోవడం విచారకర మన్నారు. ఈ ఘటనపై ప్రత్యేక దర్యాప్తు సంస్థతో దర్యాప్తు జరపాలని నిందితులను కఠినంగా శిక్షించాలని దొరబాబు కోరారు. ఈ సందర్భంగా జగన్మోహ నరెడ్డి అతిత్వరగా కోలుకోవాలని ప్రజా సంకల్ప పాదయాత్ర నిరాటంకంగా కొనసాగాలని దొరబాబు కోరారు.

ఈ కార్యక్రమంలో దావులూరి సుబ్బారావు, సామర్లకోట మాజీ మునిసిపల్ చైర్మన్ గోలి వెంకటఅప్పారావు (దొరబాబు) కౌన్సిలర్ జాన్ మోబనీ తదితరులు పాల్గొన్నారు.



*దొండపర్తి పరదేశమ్మ ఆలయం వద్ద 15, 31, 44వ వార్డులలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అనేక సమస్యలను పరిష్కరించారు. అక్కడ యువత వ్యాయామ పరికరాలు కోరగా జిమ్ పరికారాలు ఇస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు టిడిపి ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, రమణరావు, కోటేశ్వర రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.*

# ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం



గాజువాక: తెదేపా ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతుందని విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ పి. గణబాబు పెర్కొన్నారు. మంగళవారం పారిశ్రామిక ప్రాంతంలో పలువార్డులలో నిర్వహించిన చంద్రన్నభీమా కార్యక్రమంలో పాల్గొని అనంతరం శ్రీహరిపురం జీవీయంసీ ఆసుపత్రిలో నిర్వహించిన పసుపు కుంకుమ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డ్వాక్రామహిళలకు పసుపు కుంకుమ కింద ఇచ్చిన నగదు దాదాపు అందరి ఖాతాలలో పడిందని, మిగిలినవారికి వచ్చెనెల 15వ తేదీలోపు డ్వాక్రాగ్రూపుల ఖాతాలలో పడుతుందని అన్నారు. ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా, సంక్షేమ కార్యక్రమాలను ఆపకుండా అమలుజేస్తున్నట్లు తెలిపారు. చంధ్రన్న భీమా పథకం క్రింద లబ్ధిదారులకు విడుదలైన పరిహారాన్ని అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇది పేదల, బడుగు బలహీన, మహిళల అభివృద్ధిని ఆకాంక్షించే ప్రభుత్వంమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ప్రతిపక్ష పార్టీలు ఏమి చేయాలో అర్థం కాక చిల్లరి శ్రేష్టలు చేస్తున్నారని విమర్శించారు. తెదేపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు నీరాజనాలు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జిరమేష్, కోరాడశ్రీనివాసరావు, జిల్లానాయకులు పొట్టిమూర్తి, ప్రభావతి, లక్ష్మీ, శ్యామల, యుసిడి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కైవిజన్ ప్రసారాలు నిలుపివేత

యానాం: యానాం మున్సిపాలిటీకి వినోదపు పన్ను చెల్లించనందుకు స్కైవిజన్ కేబుల్ ప్రసారాలను నిలిపివేశారు. మంగళవారం ఉదయం వికాస్ కాలనీలో ఉన్న స్కైవిజన్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు పోలిసుల ఆధ్వర్యంలొ స్కైవిజన్ ప్రచార కనెక్షన్లను తొలగించి సీజ్ చేశారు. రూ. 15 లక్షల వినోదపు పన్ను చెల్లించాలని 40 గంటల ముందు నోటీసు ఇచ్చినప్పటికీ వారి వద్దనుండి ఎటువంటి సమాచారం రానందున పరిపాలనాధికారి దవులూరి సుభ్రమణ్యేశ్వరరావు ఆదేశాలమేరకు కనెక్షన్లు తొలగించడం జరిగిందని మున్సిపల్ కమీషన్ జి గౌరీసరోజ తెలిపారు. మరో రెండు కేబుల్ ప్రసారాల ఛనల్స్ యాజమాన్యం బాకాయిల సొమ్ము చెల్లించడంతో వాటిని తొలగించలేదన్నారు. వినియోగదారుల నుండి 10వ తేదీలోగా కేబుల్ ప్రసారాలకు చెల్లించవలసిన బకాయిలను వారు వసూలుచేస్తున్నారని ఒక వేళ ఎవరైనా చెల్లించకపోతే ప్రసారాలు ఇవ్వడంలేదన్నారు. అయితే మున్సిపాలిటీకి మాత్రం చెల్లించడంలేదన్నారు. ఇప్పటికైనా పన్ను బకాయిలు తక్షణం చెల్లించి ప్రసారాలను పునరుద్దరించు కోవాలన్నారు.

## కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి

యానాం: కార్మికులు, యాజమాన్యానికి మధ్య జరిగిన వేతన ఒప్పందం తక్షణం అమలుచేయాలని యానాం రైస్‌మిల్లు వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుకోటి శ్రీనివాసు, కొప్పుశెట్టి నాగేశ్వరరావు, దాసరిరాజు, సూరిబాబులు డిమాండ్ చేశారు. చర్చలు జరిగి సుమారు నాలుగు నెలలు కావస్తున్నా నేటికీ వేతన ఒప్పందం అమలుచేయడం లేదన్నారు. దీనికి ప్రదాన కారణం గాయత్రి రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్య వైఖరివల్ల కాలయాపన జరుగుతుందన్నారు. ఈ విషయంపై పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావుకు పరిపాలనాధికారి దవులూరి సుభ్రమణ్యేశ్వర రావులకు విజ్ఞప్తిచేయడం జరిగిందన్నారు. చర్చలు ఫలప్రదం అయిన తరువాత మరో సమస్య లేవనెత్తి ఆది పరిష్కారం అయిన తరువాత ఈ వేతన ఒప్పదం అమలు చేస్తామని గాయత్రి రైస్ మిల్లు యాజమాన్యం చెప్తున్నారు. చర్చలలో లేని అంశాలను లేవనెత్తడం ఎంతవరకు సబబు అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. సమస్యను తక్షణం పరిష్కరించకపోతే ఆందోళన బాట పడతామని కార్మికులు హెచ్చరించారు.

## ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో జరిగిన దీనికి జిల్లా వైద్య అధికారి ఎయిడ్స్ మరియు లెప్రసీ శాఖ మరియు ఏపి స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సెక్రటరీ వారు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ విద్యార్థి నిర్భయంగా, నిస్సంకోసంగా ఎయిడ్స్ పట్ల మాట్లాడాలని భూషణ్ బాబు, డిపిఆర్ సూచించారు. ఈ విధంగా వారు ఎయిడ్స్ ఎందుకు వస్తుందన్న దానిపై తగు జాగ్రత్తల గురించి శ్రీహరి, డిపిఎమ్ఓ విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంతం, చైల్డ్ ఫర్ లింక్ వర్కర్, కళాశాల ప్రిన్సిపల్ డొంకాడ.గిరి, ఎన్ఎస్ఎస్ పివో గంటశాల.వెంకట్, మాణిక్యాంబ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఉపాద్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

### తెల్లదోమ వ్యాప్తిపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

రావులపాలెం: తెల్లదోమ ఆశించిన తోటలో క్రిమి సంహారక మందులు స్ప్రే చేయరాదని ఉధ్యానశాఖాధికారిణి ఎమ్. బబిత అన్నారు. మంగళవారం మండల పరిధి వెదిరేశ్వరం బాలిరాజుగారి చావిడిలో కొబ్బరి రైతులకు ఆత్మా సౌజన్యంతో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ రైతులు కడియం, ఇతర ప్రదేశాల నుండి మొక్కలను రాబోయే నాలుగు నెలల్లో ఎగుమతి చేసుకోరాదని దోమ వేగంగా కొబ్బరి, అరటి, జామ ఆయిల్ పామ్, మామిడి, పువ్వులు, అలంకరణ మొక్కలపై వ్యాప్తి చెందుతుందని కొబ్బరిపై ఎక్కువ ప్రభావం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యపరాజు సందీప్‌రాజు, రైతులు పాల్గొన్నారు.

### శ్రీ షిరిడీసాయిబాబా పుణ్యతిథి ఉత్సవాల సందర్భంగా

# భారీ అన్నదాన కార్యక్రమం



కాకినాడ: 18వ డివిజన్ తూరంగిపేట కోరుకొండ వారి వీధినందు శ్రీ షిరిడీసాయిబాబా పుణ్యతిథి ఉత్సవాల సందర్భంగా శ్రీసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్‌వారి సహాయంతో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మల్లాడి రాజేంద్ర ప్రసాద్ సాయిబాబాకి పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు కె. సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మల్లాడి రాజేంద్ర మాట్లాడుతూ అన్ని దానములు కన్నా అన్నదానం మిన్న అని అంటారని ఆ నానుడిని అనుసరించడం తన అదృష్టం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, నూకరాజు, తాతా రావు, అప్పలరాజు, సతీష్, వెంకటదుర్గ, వెంకట్రావు, సత్తిబాబు, సాయి, శ్రీను, ఎల్లయ్య, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ సాధిద్దాం



విశాఖపట్నం : ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అభ్యర్థులకు పాఠశాల విద్యాశాఖ తీపి కబురు అందించింది. డిఎస్సీ ప్రకటన వెలువడింది. ఈ నేపధ్యంలో డిఎస్సీ అభ్యర్థులు ప్రిపరేషన్ ఎలా ఉండాలి, ఏ విధంగా చదవాలి, సిలబస్ తదితర విషయాలపై ప్రముఖ విద్యా విషయ నిపుణుడు మరియు ద్వారకానగర్ విశాఖపట్నంలో ప్రముఖ శిక్షణా సంస్థ విక్టరీ స్టడీ సర్కిల్ డైరక్టర్ జి.వెంకటశివని అడిగి తెలుసుకుందాం

ప్రశ్న : డిఎస్సీ నోటిఫికేషన్ గురించి వివరాలు చెబుతారా?

సమాధానం : డిఎస్సీ అభ్యర్థులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల అయింది. అయితే గతంలో ప్రకటించిన కన్నా తక్కువగా అంటే 7729 ఖాళీలకు నోటిఫికేషన్ విడుదల అయింది. దీనిలో ఎస్జీటీ పోస్టులు 3666 మరియు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 1625 భాషా పండితులు 452 పోస్టులకు ఎక్కువమంది పోటీ పడతారు.

ప్రశ్న : పోటీ ఎలా ఉండబోతుంది?

సమాధానం : చాలా కాలం నుండి నోటిఫికేషన్ ఇవ్వక పోవడం వలన ఇటీవల బీఇడి, డిఇడి పూర్తి చేసిన వారు కూడా ఈ నోటిఫికేషన్‌కు పోటీ పడతారు. అందువలన అభ్యర్థుల సంఖ్య పెరుగు తుంది. ముఖ్యంగా ఎస్జీటీ పోటీలకు బిఇడి అభ్యర్థులు అనుమతిస్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపధ్యంలో ఈ విభాగంలో పోటీ తీవ్రంగా వుంటుంది. స్కూల్ అసిస్టెంట్, భాషా పండితులకు 80 మార్కులకు, ఎస్జీటీ వారికి 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. పోటీ పడే అభ్యర్థులు అందరూ వారి వారి సబ్జెక్టులలో బాగా పట్టు కలిగి వుంటారు. పైన చెప్పిన జనరల్ నాలెడ్జ్, తెలుగు, ఇంగ్లీష్‌లలో ఎక్కువ మార్కులు సాధించడం ద్వారా ఇతరుల కన్నా మెరుగైన మార్కులు పొందగలరు. అందుచేత విద్యార్థులు సరైన ప్రణాళిక యుతంగా అవసరమైన సబ్జెక్టును మాత్రమే చదువుతూ, అనవర విషయాలు పక్కన పెట్టి ఒక యజ్ఞంలా భావించి చదివి విజేతలు కాగలరు.

శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది. విజయీభవ!

**... విక్టరీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జి.వెంకటశివ**

# జిల్లాలో స్వైన్ ఫ్లూ ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: జిల్లాలో స్వైన్ ఫ్లూ మరియు ఇరత వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని, వ్యాధులు సోకిన వారికి సత్వర వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ గవర్నమెంట్ ఛెస్ట్ హాస్పటల్ సూపరింటెండెంట్ సాంబశివరావు, కె.జి.హెచ్. సూపరింటెండెంట్ గేరా అర్జున, డిఎం అండ్ హెచ్ ఒ, డాక్టర్ తిరుపతిరావు, స్వైన్ ఫ్లూ నోడల్ ఆఫీసర్ (కెజిహెచ్) డాక్టర్ ఇందిర, తదితర వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వైన్ ఫ్లూ స్క్రీనింగ్ కేంద్రాలు ఎలా పనిచేస్తున్నాయని ప్రశ్నించారు. కె.జి.హెచ్. లో ప్రత్యేక వార్డును ఏర్పాటు గావించాలన్నారు. పేషంట్లకు వైద్య సేవలు అందించే విషయంలో ఎటువంటి ఆలసత్వాన్ని సహించేది లేదన్నారు. స్వైన్‌ఫ్లూ పై ప్రజలకు అవగాహన కలిగించడానికి ఆర్‌టిసి బస్‌స్టాండులు, రైల్వేస్టేషన్, ఎయిర్ పోర్టులలో ప్రచారం గావించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అవగాహనా సదస్సులు నిర్వహించాలన్నారు. పాఠశాలలో, కాలేజీలలో విద్యార్థులకు తెలిసేలా తగు చర్యలు చేపట్టాలన్నారు.

# వ్యర్థ నిర్వహణ కేంద్రాలు, ఇంకుడు గుంతలు వేగంగా పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం : ఉపాధి హామీ పనులలో లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని ఎన్ ఆర్ ఇ జి ఎస్, మండల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖపట్నం డివిజన్ లో ఉపాధి హామీ పనుల ప్రగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన గ్రామాలలో ఘన ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలు, ఇంకుడు గుంతలు ప్రగతిపై క్షున్నంగా చర్చించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి ప్రాధాన్యత కార్యక్రమాలలో జిల్లావ్యాప్తంగా లక్ష్య సాధనలో ముందుకు వెళ్లాలని అందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. ఫ్రీడమ్ ఆయిల్ డిసెంబరు నెలాఖరు నాటికి వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలు పూర్తి చేయాలని, జనవరి 15 నాటికి ఇంకుడు గుంతల నిర్మాణం ముగించాలని ఆదేశించారు. వ్యర్థపదార్థాల నిర్వహణ కేంద్రాల నిర్మాణానికి తగిన స్థలాలను గుర్తించి వెంటనే పనులు మొదలు పెట్టాలి అన్నారు. స్థానికులకు వాటి వలన కలిగే లాభాలను పర్యావరణ సమతుల్యతను గూర్చి అవగాహన కలిగించి వారిని ఒప్పించాలి అన్నారు. స్థలం లేని పంచాయతీలలో దగ్గరలో నున్న పంచాయతీ కేంద్రానికి అనుసంధానం చేయాలని సూచించారు. అనవసరంగా గొడవలు పెట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అవసరమైతే పోలీసు వారి సహాయం తీసుకోవాలని చెప్పారు. వీలైనంత తొందరగా కేంద్రాలలో వర్మి కంపోస్టు తయారీ ని చేపట్టి ఆదాయ వనరులను పెంచాలన్నారు. గ్రామాల లో గల గృహాలను గుర్తించి ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలన్నారు. మంజూరైన గుంతలు అన్నీ 90 రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణం లో అధికారులు ఎంతో చక్కగా పని చేశారని అదే స్ఫూర్తితో ఇంకుడు గుంతలను కూడా పూర్తి చేయాలన్నారు. పాఠశాలల ప్రహరీ ల నిర్మాణం గురించి కూడా సమీక్షించారు.

ఈ సమావేశంలో ఉపాధి హామీ అడిషనల్ పిడి మల్లికార్జున ఎం అండ్ ఈ విజయ్ కుమార్ వేస్ట్ మేనేజ్మెంట్ ఎజాశీ నాగలక్ష్మి, సర్వ శిక్ష అభియాన్ ఈ ఈ రవికుమార్, ఉపాధిహామీ ఏపీడీలు పెందుర్తి-ఆనందపురం భీమిలి పద్మనాభం పద్మనాభం పరవాడ సబ్బవరం మండలాల తహసీల్దార్లు ఎంపీడీవోలు గ్రామాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తరనియోజకవర్గం సమన్వయకర్త కె.కె రాజు పిలుపుమేరకు 35 వార్డు అధ్యక్షులు కట్టుమురి సతీష్ ఆధ్వర్యంలో 35.వార్డు లో కస్తురినగర్ -2 లో కోత్త ఓటరు నమోద కార్యక్రమం జరిగింది ,,ఈ యొక్క కార్యక్రమంలో పాల్గోన్నావరు . సేనాపతి అప్పారావు ,పామేటి బాబ్జీ , కె.చిన్నా ,ఎన్ కృష్ణ ,యస్ సరోజని , బి గోవింద్ ఈశ్వరరావు , సిద్ధార్ద్ ,కృపరావు,సూరేష్ ,స్వామి, వార్డు కార్యకర్తలు,బుత్ కన్వినర్స్ , అందరు పాల్గోన్నారు.

## విద్యార్థులకు రేడియో పాఠం

మాకవరపాలెం: మంగళవారం ప్రసారం చేసిన రేడియో పాఠం విద్యార్థులను బాగా ఆకట్టుకున్నాయని మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శేషగిరిరావు అన్నారు. 5వ తరగతి తెలుగు వాచకములోని నీడ ఖరీదు అనే పాఠంను నాటక రూపంలో వినిపించారు. 5వ తరగతి విద్యార్థులు శ్రద్ధగా ఆలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు కూడా ప్రసారం జరిగినంత సేపు పాఠంలో పాల్గన్నారు. రేడియో కంటే టివిలో ఈ పాఠాలు చూపించినట్లు అయితే విద్యార్థులు ఇంకా తెలుగు భాషపై, పాఠాలపై పట్టు సాధించుటకు అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బీజేపీ డైరెక్షన్- వైసీపీ యాక్షన్

## కోడికత్తి డ్రామా విఫలం కావడంతో ఎదురుదాడి : వంగలపూడి అనిత

విశాఖపట్నం : జగన్‌పై జరిగిన కోడికత్తి డ్రామా విఫలమై.. వైసీపీ నేతలు ప్రజల్లో అభాసుపాలు కావడంతో ఆ పార్టీ నేతలకు దిక్కుతోచక ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. ఆపరేషన్ గరుడ పేరుతో రాష్ట్రంలో అశాంతి సృష్టించి రాష్ట్రపతి పాలన తీసుకురావాలనే వైసీపీ కుట్రలు ఫలించలేదు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచక ఆ పార్టీ నేత రోజా మాట్లాడుతున్నారు. జగన్ ఇంతవరకు కోడికత్తి డ్రామాపై నోరు తెరవకపోవడం వారి కుట్ర కోణానికి నిదర్శనం. దాడి జరిగిన వెంటనే నవ్వుతూ హైదరాబాద్ ఎందుకు వెళ్లారో ఇప్పటి వరకు సమాధానం చెప్పలేదు? ఆఘమేఘాలపై బీజేపీ నేతలు, వైసీపీ నేతలు స్పందించి ప్రభుత్వం బురదజల్లడం కుట్ర కాదా?



బీజేపీ డైరెక్షన్‌లో వైసీపీ యాక్షన్ చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవస్థలపై, ప్రజలపై నమ్మకం లేదని జగన్ వ్యాఖ్యానించడం ఆయన దివాలకోరుతనానికి నిదర్శనం.

ఇక్కడి ప్రజల అభివృద్ధిపై జగన్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోంది. కేవలం కేసుల మాఫీ, డబ్బు సంపాదన కోసమే జగన్ రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలపై, వ్యవస్థలపై నమ్మకం లేనప్పుడు వైసీపీ పార్టీ తెలంగాణకే తన అడ్రస్ మార్చుకోవాలి. అక్కడే పోటీ చేయాలి. తెలంగాణకు పారిపోయిన జగన్‌పై ప్రజలకు ఏమాత్రం విశ్వాసం లేదు. పాదయాత్రకు వస్తున్న స్పందనే ఇందుకు నిదర్శనం.

రోజా అవాకులు, చవాకులు పేలడాన్ని మానుకోవాలి. ఇంత జరిగినా వైసీపీకి బుద్ధిరాలేదు. మోడీ, కేసీఆర్, జగన్ ముగ్గురూ కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్న కుట్రలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.

# అవినీతిపై పోరాటం చేయండి




కార్పొరేట్, ఎయిడెడ్, మున్సిపల్, రూరల్ పాఠశాలల చిన్నారులకు పెయింటింగ్ లో పోటీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు ఎస్సే రైటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సంతకాల సేకరమ, ఫ్లాష్ మాబ్స్ మరియు స్కిట్ లను నిర్వహిస్తున్నట్లు వీటి ద్వారా అవినీతిపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చీఫ్ విజిలెన్స్ అధికారి వెల్లడిం చారు.



విశాఖపట్నం : అవినీతిపై పోరాటం చేసేందుకు ప్రజలకు అవసరమైన చైతన్యం కలిగించేందుకు నూతన ఆలోచనలతో విజిలెన్స్ అవేర్ నేస్ వీక్ ను నిర్వహిస్తున్నట్లు విశాఖపట్నం పోర్టు ట్రస్టు చీఫ్ విజిలెన్స్ అధికారి శ్రీ వివిఎస్ శ్రీనివాస్ వెల్లడించారు. విశాఖపట్నం పోర్టుట్రస్టు డ్రెజ్జింగ్ కార్పొరేషన్ లు సంయుక్తంగా విజిలెన్స్ వీక్ ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

కేంద్ర విజిలెన్స్ కమీషన్ పిలుపు మేరకు అవినీతి అంతం నవ భారత నిర్మాణం థీమ్ తో ఈ ఏడాది నిర్వహిస్తున్న అవగాహనా వారోత్సవాల సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించే విధంగా

## రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించండి

రోలుగుంట: రోలుగుంట మండలానికి రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించాలని సామాజిక కార్యకర్త బంటు రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పూర్వ తహశీల్దార్ పి.అప్పలనాయుడు పదవీవిరమణ పొంది 29 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించలేదని, దీని వల్ల ప్రజలు రెవెన్యూ సమస్యలపై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాజాగా కొవ్వూరులో అగ్ని ప్రమాదం జరిగి ఐదు మంది రైతుల పశువులు పాకలు అగ్నికి ఆహుతై తీవ్రంగా నష్టపోతే ఆర్ఐ తప్ప ఇన్‌చార్జ్ తహశీల్దార్ పరామర్శించేందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## నిజాన్ని నిగ్గు తేల్చండి

ఇచ్చారన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో వీఐపీ లాంజ్‌లో విధులు నిర్వహించాలాశీటే కనీస అర్హతలు ఉండాలన్నారు. అసలు శ్రీనివాస్ ఎవరి ప్రమేయంతో వచ్చాడో దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిందితుడు వాడిన పదునె%న కత్తిని లోనికి తీసుకువచ్చినపుడు ఎందుకు గమనించలేకపోయారన్నారు.

తాను ప్రత్యక్ష్యంగా చూసానని జగన్ మెడను క్ష్యంగా చేసుకొని దాడి చేసారని, అందరి ఆశీస్సులు జగన్‌పై ఉండటంతో అదృష్టవశాత్తు భుజానికి గాయమైందన్నారు. 1.10 గంటకు ఇక్కడ నుంచి విమానంలో బయుదేరి హైదరాబాద్ వెళ్లారన్నారు. జగన్ హైదరాబాద్ చేరకముందే డీజీపీ ప్రెస్‌మీట్ ఏ విధంగా పెట్టారని ప్రశ్నించారు. కేంద్రం భద్రతా విభాగం ఆధ్వర్యంలో నిందితుడు ఉంటే, డీజీపీ ఏ విధంగా ప్రకటన చేస్తారన్నారు. సీఐఎస్ఎఫ్ నిందితుడుని పోలీసులకి అప్పగించకుండా ఏ విధంగా మాట్లాడతారన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకునికి రక్షణ కల్పించలేని ముఖ్యమంత్రి, డీజీపీ సామాన్యలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తారన్నారు. సాక్ష్యాత్తు ప్రతిపక్ష నాయకుడి మీద దాడి జరిగితే చిన్నగాయమే అని కొట్టిపారేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అలిపిరి ఘటనలో గాయపడ్డ ముఖ్యమంత్రి చంద్రబాబును నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న వైయస్.రాజశేఖర్‌రెడ్డి పరామర్శించి, ధర్నా కూడా నిర్వహించారని గుర్తుచేశారు. అసలు ఆయనకి ఉద్యోగం ఇచ్చింది ఎవరు, దాడి వెనుక ఎవరి ప్రమేయం ఉందా అన్న కోణంలో ఎందుకు దర్యాప్తు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంపై తమకి పూర్తి అపనమ్మకం ఉందన్నారు. డీజీపీని తక్షణమే మార్పు చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడు తైనాల విజయ్ కుమార్, పార్లిమెంటరీ సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ, నగర పార్టీ సమన్వయకర్తలు వంశీకృష్ణశ్రీనివాస్ ( తూర్పు ), డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి ( దక్షిణం ), కె.కె రాజు ( ఉత్తరం ), టి. నాగిరెడ్డి ( గాజువాక ),నగర మహిళ అధ్యక్షురాలు గరికన గౌరి, స్టేట్ జాయింట్ సెక్రటరీ (దక్షిణ నియోజకవర్గం) రామజోగి, రెయ్యి వెంకట రమణ, పలు అనుబంధాల సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

**_నిందితుడి జేబులో మాకు లెటర్ కనిపించలేదు_**

వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హత్యాయత్నంపై వైఎస్సార్‌సీపీ విశాఖపట్నం నగర అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్ పలు అనుమానాలు లేవనెత్తారు. నిందితుడు శ్రీనివాస్ వీఐపీ లాంజ్‌లోకి ఎలా వచ్చాడని ప్రశ్నించారు. ఎవరి సహాయంతోటి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు రెస్టారెంట్‌లో ఎలా చేరాడు.. శ్రీనివాస్‌కు ఎన్‌ఓసీ ఎక్కడ, ఎవరు ఇచ్చారు. ఈ విషయాలను ఎందుకు బయటపెట్టడం లేదని సూటిగా పోలీసులను అడిగారు. శ్రీనివాస్ వాటర్ బాటిల్‌ను అడ్డం పెట్టుకుని, పదునైన కత్తి వాడిన విషయాన్ని పోలీసులు ఎందుకు కనిపెట్టలేకపోయారని సందేహం లేవనెత్తారు.

వైఎస్ జగన్ హత్యాయత్నం చేసిన నిందితుడు శ్రీనివాస్ సీఐఎస్ఎఫ్ అధీనంలో సాయంత్రం ఐదున్నర వరకు ఉంటే డీజీపీ, నిందితుడిని విచారించకుండా ఎలా మాట్లాడారని అనుమానం వ్యక్తం చేశారు. దాడి జరిగినపుడు నిందితుడి జేబులో మాకు లెటర్ ఎక్కడా కనిపించలేదని, హత్యాయత్నం జరిగిన సమయంలో తానూ అక్కడే ఉన్నానని విజయ ప్రసాద్ తెలిపారు. ఈ ఘటనను రాజకీయంగా వాడుకోవాలని, అప్పటికప్పుడే సీఎం కార్యాలయం నుంచి ఫోటోలు రావడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎయిర్‌పోర్టు కేంద్రం అధీనంలో ఉందని చెబుతున్న ప్రభుత్వం, స్టేట్‌మెంట్లు ఇచ్చి ఉలిక్కి పడుతోందన్నారు. వైఎస్ జగన్ నిబద్ధత గలనాయకుడు.. అందుకే సహనంతో ఉన్నామని పేర్కొన్నారు.

రెండు రోజులు విచారణ చేసినా లాభం లేదట.. పనికి మాలిన వాళ్లని పిలిచి విచారిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసుకు సంబంధంలేని వైఎస్సార్‌సీపీ కార్యాలయం అసిస్టెంట్? మేనేజర్‌ను పిలిచి అర్ధరాత్రి రెండు గంటల వరకు విచారించారని మండిపడ్డారు. ఘటన అంతా వైఎస్సార్‌సీపీ మీద వేయడానికి చేస్తున్న కుట్ర ఇది అని పేర్కొన్నారు. పంచనామాలో సీఐఎస్ఎఫ్ కత్తి గురించి ప్రస్తావించారా..సీఐఎస్ఎఫ్ పంచనామా బహిర్గత పరచాలని డిమాండ్ చేశారు. సినీ నటుడు శివాజీకి సమాచారం ఎవరిస్తున్నారు..అదంతా చంద్రబాబు స్క్రిప్ట్ అని వ్యాఖ్యానించారు. ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యం లేకుండా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో దర్యాప్తు చేయిస్తే నిజాలు బయటకువస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పేరం గ్రూపు సంస్థల్లో ఐటీ సోదాలు

సోదాలు జరుగుతున్నాయి. పేరం హరిబాబు చేస్తున్న వ్యాపారానికి, ప్రభుత్వానికి చెల్లించే పన్నులకు చాలా వ్యత్యాసం ఉన్నట్లు అనుమానం రావడంతోనే ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తిరుపతికి చెందిన పేరం గ్రూపు అధినేత హరిబాబు.. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ (తెదేపా)కు వియ్యంకుడు.

## ఆదుకుంటామని నమ్మించి మోసం చేశారు

కేంద్రం మళ్లీ వెనక్కి తీసుకుందని చంద్రబాబు ఆరోపించారు. తొలి మూడు సంవత్సరాల పాటు ఇచ్చిన కేంద్రం.. ప్రత్యేక హోదాపై తాము విభేదించిన తర్వాత వాళ్ల వైఖరిలో మార్పు వచ్చి నిధులను వెనక్కి తీసుకున్నారన్నారు. తెలంగాణలోని 10 జిల్లాలకు వెనుకబడిన నిధులను ఇచ్చి ఏపీపై వివక్ష చూపుతున్నారన్నారు. విశాఖ రైల్వేజోన్‌పైనా మోసం చేశారని చంద్రబాబు మండిపడ్డారు.

## నాకు వైద్యం వద్దు..

ఉన్న నేపథ్యంలో కేజీహెచ్‌లో నిపుణులతో వైద్యం చేయిస్తే మంచిదని, మెరుగైన వైద్యం కోసం శ్రీనివాసరావును కేజీహెచ్‌కు తరలించాలని వైద్యుడు దేవుడుబాబు పోలీసులకు సూచించారు. దీంతో విచారణ బృందం హుటాహుటిన నిందితుడిని కేజీహెచ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేసింది. అయితే, తనకు వైద్య సహాయం వద్దని, తన అవయవాలు తీసుకుపోండంటూ శ్రీనివాసరావు కోరుతున్నాడని వైద్యులు దేవుడుబాబు తెలిపారు. ఏ ఉద్దేశంతో నిందితుడు ఈ వ్యాఖ్యలు చేశాడనే దానిపై స్పష్టత లేదు. సుదీర్ఘ విచారణ క్రమంలోనే విసుగుతో ఇలా మాట్లాడి ఉండొచ్చని పోలీసులు అభిప్రాయపడుతున్నారు.

## బాబు వ్యాఖ్యలు విడ్డూరం

వైఎస్ జగన్‌పై హత్యాయత్నం జరిగిందని విజయసాయిరెడ్డి ఆరోపించారు. ఈ కుట్రలో చంద్రబాబు నాయుడు, లోకేశ్, హర్షవర్ధన్, శివాజీలు భాగస్వాములన్నారు. వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్న ఘటనపై ఏపీ డీజీపీ చేసిన వ్యాఖ్యలు అభ్యంతకరంగా ఉన్నాయన్నారు.

'అలిపిరి ఘటనలో చంద్రబాబు గాయపడితే హుటాహుటిన వైఎస్సార్ తిరుపతికి వెళ్లి పరామర్శించారు. చంద్రబాబుపై దాడికి నిరసనగా వైఎస్సార్ ధర్నా చేశారు. కానీ చంద్రబాబు నాయుడు మాత్రం వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్న సంఘటనను తక్కువ చేసి మాట్లాడుతున్నారు. హత్యాయత్నాన్ని ఖండించిన నేతలను తప్పుబడుతున్నారు.

గవర్నర్‌ను కూడా తప్పుబట్టారు. చంద్రబాబు వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి. కేసు సంబంధించిన పూర్వాపరాలు తెలుసుకోకుండానే నిందితుల గురించి డీజీపీ చెప్పడం దారుణం. ఏపీ పోలీసు శాఖ ప్రభుత్వానికి కొమ్ముకాస్తుంది. వాస్తవాలు బయటకు రావాలంటే థర్డ్ పార్టీ విచారణ జరగాల్సిందే' అని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు.

# విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాల్సిందే

## సిపియం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

విశాఖపట్నం: రైల్వేజోన్ పట్ల బిజెపి నాయకులు రెండు నాల్కుల ధోరణితో వ్యవహరిస్తున్నారు. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ కోసం ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు ముఖ్యంగా విశాఖ వాసులకు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. కేంద్ర హోంమంత్రి రైల్వేజోన్ వస్తుందని చెప్పారు. కాని నేడు విశాఖకు రైల్వేజోన్ ఏర్పాటు చేయడం సాధ్యంకాదని చెప్పడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.

రైల్వేజోన్‌పై కేంద్రం దాడుగుమూతలు ఆడుతోంది. విశాఖ ఎంపీగా వున్న కంబంపాటి హరిబాబు తాను పదవి నుండి దిగేలోపు జోన్ వస్తుందని ప్రకటిస్తుంటే ఢిల్లీ నేతలు మాత్రం అలాంటి ప్రతిపాదననే తమ దగ్గరలేదని కుండబద్ధలు కొట్టినట్లు చెబుతున్నారు. ఎపి బిజెపి నేతలు మాత్రం జోన్ వస్తుందని చెబుతున్నారు. ఇలా దొంగమాటలు చెప్పి ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలతో ఆటలాడలని చూస్తే సహించేదిలేదని సిపిఎం పార్టీ హెచ్చరిస్తోంది. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసిన బిజెపి, టిడిపి అభ్యర్ధిని గెలిపిస్తే విశాఖ కేంద్రంగా జోన్ వచ్చి తీరుతుందని చెప్పి మరీ ఓట్లు వేంచుకున్నారు. కేంద్రంలో అధికారంలో వున్నది బిజెపి ప్రభుత్వం. బిజెపికి చెందిన విశాఖ ఎంపి, ఎమ్మెల్యే, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎందుకు రైల్వేజోన్ తేవలేకపోయారో విశాఖ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల మనోభావాలను దెబ్బతీసిన బిజెపి, టిడిపి ప్రభుత్వాలకు పోరాటాల ద్వారా తగిన బుద్ధిచెప్పాలి. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆందోళనలు అర్థం చేసుకోకుండా అడ్డగోలుగా రాష్ట్రాన్ని విభజించారు. ఎపికి న్యాయం చేస్తామని ప్రగల్భాలు పలికి నేడు నిలువునా మోసం చేస్తున్న బిజెపి, టిడపిలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుచేయాలని ఉత్తరాంధ్ర ప్రజానీకం పోరాటం చేస్తున్నప్పటికీ రైల్వేజోన్ ఇవ్వబోమని చెప్పడం అత్యంత దుర్మార్గం.

ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందాలంటే విశాఖపట్నం కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. బిజెపి ప్రభుత్వం రోజుకోమాట, పూటకోమాట మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేస్తోంది. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ప్రజల మనోభావాలతో ఆడుకోకుండా విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేయాలి. లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని సిపియం పార్టీ హెచ్చరిస్తోంది.

# ఆస్తిపన్ను, నీటిపన్నులను నిర్దేశించిన విధంగా వసూలు చేయండి

## జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: జివియంసి పరిధిలోని అన్ని జోన్లలో ఆస్తిపన్ను, నీటిపన్నులతోబాటు ఖాళీ జాగాల పన్నులను నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం వసూలు చేయాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కోన్నారు. కాన్ఫరెన్స్ హాలులో (సోమవారం రాత్రి) రెవెన్యూ విభాగం లోని ఆస్తిపన్ను, నీటిపన్ను, ఖాళీ స్థలాల పన్నుల వసూలు పై సమీక్షించారు.

ఈ సందర్భంగా బాగా వసూలు చేసిన టాప్ 10 మంది, వసూలు తక్కువ చేసి బోటమ్ లోని 10 మంది ట్యాక్సు కలెక్టర్ల వివరాలను పరిశీలించారు.

అక్టోబరులో లక్ష్యం సాధించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ఎక్కడికైనా వెళ్లే హక్కు ఇంటెలిజెన్స్‌కు ఉంది

### తెలంగాణ ఈసీకి ఏపీ డీజీపీ సమాధానం



అమరావతి: నిఘాలో భాగంగా ఏ ప్రాంతానికైనా వెళ్లే హక్కు ఇంటెలిజెన్స్ అధికారులకు ఉందని ఏపీ డీజీపీ ఠాకూర్ స్పష్టంచేశారు. తెలంగాణ ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసులపై ఇంటెలిజెన్స్ అదనపు డీజీ వెంకటేశ్వరరావుతో చర్చించిన అనంతరం సమాధానం పంపారు. నోటీసుల్లో పేర్కొన్న విధంగా వారంతా ఏపీ ఇంటెలిజెన్స్ అధికారులని, అయితే, వారి వద్ద నగదు ఉందన్నది మాత్రం అవాస్తవమన్నారు. ఎన్నికల సంఘం పంపిన వీడియోలోనూ నగదు లేదని స్పష్టంచేశారు.

మావోయిస్టుల కదలికలకు సంబంధించిన సమాచారం కోసమే ఏపీ ఇంటెలిజెన్స్ అధికారులు తెలంగాణ వెళ్లారని పేర్కొన్నారు. ఏపీ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఇంకా తెలంగాణలో ఉందని గుర్తు చేశారు. తెలంగాణలో ఏపీ ఇంటెలిజెన్స్ అధికారులు నగదు పంచుతున్నారనే విమర్శలు ఇటీవల కలకలం రేపింది. అయితే, ఈ వ్యవహారంపై వివరణ కోరుతూ ఏపీ డీజీపీ ఆర్పీ ఠాకూర్‌కు తెలంగాణ ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయగా.. ఏపీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ పైవిధంగా స్పందించారు.

# 2019 ప్రపంచ కప్‌లో అరటి పండ్లు అడిగిన కోహ్లీ

ముంబయి: వచ్చే ఏడాది ఇంగ్లాండ్‌లో వన్డే ప్రపంచకప్ సమయంలో తమకు చాలినన్ని అరటి పండ్లు సరఫరా చేయాలని టీమిండియా సారథి విరాట్ కోహ్లీ కోరాడు. తమ భార్యలను సిరీస్ సాంతం తమతో ఉండేలా అనుమతించాలని, ఒక రైల్వే కోచ్ రిజర్వు చేయాలని బీసీసీఐకి విజ్ఞప్తి చేశాడని తెలిసింది. హైదరాబాద్ టెస్టు తర్వాత క్రికెట్ పాలకుల సంఘం, జట్టు మేనేజ్‌మెంట్ నిర్వహించిన సమీక్ష సందర్భంగా కోహ్లీ పై కోరికలు కోరాడు. టీమిండియా ఆటగాళ్లు కోరిన పండ్లను గత పర్యటనలో ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు సరఫరా చేయడంలో విఫలమైంది. దీంతో కోహ్లీ విజ్ఞప్తికి ఆశ్చర్యపోయిన పాలకుల కమిటీ బీసీసీఐ ఖర్చులతో అరటి పండ్లు కొనివ్వాలని టీమిండియా మేనేజర్‌ను అడగాలని సూచించింది. సరైన జిమ్ సదుపాయాలున్న హోటళ్లనే బుక్ చేయాలని, విదేశీ పర్యటనల్లో భార్యలను తమతోనే ఉండనివ్వాలని విరాట్ కోరాడు అని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. భద్రత గురించి భయపడిన పాలకుల కమిటీ తొలుత రైలు ప్రయాణాన్ని అంగీకరించలేదు. అయితే ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు రైల్లోనే ప్రయాణిస్తుందని, కోచ్‌ను పూర్తిగా రిజర్వు చేసి బ్లాక్ చేయాలని కోహ్లీ సూచించాడని సమాచారం. భారత ప్రేక్షకుల బృందాలు రైలు వద్ద గుమిగూడే అవకాశం ఉంటుందని, ఏదైనా చోటు చేసుకుంటే ఆటగాళ్లే భద్రతకు పూచీ వహించాలని సీఓఏ తెలిపింది. ఇక ఆస్ట్రేలియా పర్యటనలో ఆటగాళ్ల భార్యలకు ప్రత్యేక బస్సు ఏర్పాటుకు అంగీకరించింది. కొందరు ఆటగాళ్లు భార్యలు ఉంటే ఆటపై శ్రద్ధ వహించలేరని ఏకాభిప్రాయం తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. టీమిండియా సారథి కోహ్లీ, వన్డే వైస్ కెప్టెన్ రోహిత్ శర్మ, టెస్టు వైస్ కెప్టెన్ అజింక్య రహానె, కోచ్ రవిశాస్త్రి, చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ఈ సమీక్షకు హాజరయ్యారు.



## జనసేన పార్టీకి

# విరాళం అందజేత



హైదరాబాద్: జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మాతృమూర్తి అంజనా దేవి ఆ పార్టీకి విరాళంగా రూ.4లక్షల చెక్కును పవన్‌కు అందజేశారు. స్వయంగా జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆమె విరాళానికి సంబంధించిన చెక్కును తన కుమారుడికి అందజేశారు. ఈ సందర్భంగా పవన్ ఆమె కాళ్లకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు.

# ఇక ఆధార్ సేవా కేంద్రాలు



న్యూఢిల్లీ : పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల తరహాలో దేశవ్యాప్తంగా ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు యూఐడీఏఐ సన్నాహాలు చేస్తోంది. ఆధార్ సేవా కేంద్రాల్లో ఆధార్ నమోదు, అప్‌డేట్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఆధార్ కార్డుల రాజ్యాంగ చెల్లుబాటుపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పు వెలువరించిన అనంతరం యూఐడీఏఐ ఈ మేరకు సన్నాహాలు చేపట్టింది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగానే ఆధార్ నిబంధనలున్నాయని గతంలో అప్పటి సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీం బెంచ్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆధార్‌ను బ్యాంకింగ్, మొబైల్ సేవలు, స్కూల్ అడ్మిషన్లకు అనివార్యం చేయరాదని పేర్కొంది. ఆధార్‌తో పాన్ అనుసంధానాన్ని తప్పనిసరి చేసింది. పౌరుల ఆధార్ వివరాలను ప్రైవేట్ కంపెనీలు కోరరాదని తేల్చిచెప్పింది. ఇక ఆధార్ సేవా కేంద్రాల్లో నూతన ఆధార్ కార్డుల నమోదుతో పాటు మార్పులను కూడా చేపడతారు. ఆన్‌లైన్ ద్వారా అపాయింట్‌మెంట్ చేసుకుని సంబంధిత పత్రాలతో నిర్దిష్ట తేదీ, సమయంలో హాజరై అవసరమైన సేవలు పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# సూర్యుడికి చేరువగా నాసా స్పేస్‌క్రాఫ్ట్

### అత్యంత దగ్గరగా వెళ్లి చరిత్ర సృష్టించిన పార్కర్ సోలార్ ప్రోబ్



మేరీల్యాండ్ (అమెరికా): సూర్యుడి పుట్టుక, ఇతర రహస్యాలను చేధించే లక్ష్యంతో నాసా పంపిన స్పేస్‌క్రాఫ్ట్ భానుడికి అతి చేరువగా వెళ్లింది. ఇప్పటివరకూ సూర్యుడికి అతి చేరువగా వెళ్లిన మానవ నిర్మిత వస్తువు ఇదే. ఈ మేరకు సూర్యుడికి బాగా దగ్గరగా వెళ్లిన స్పేస్‌క్రాఫ్ట్‌గా పార్కర్ సోలార్ ప్రోబ్ చరిత్ర సృష్టించిందని నాసా తెలిపింది. 78 రోజుల క్రితం ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ అక్టోబరు 29 నాటికి సూర్యుడికి 26.55 మిలియన్ మైళ్ల దూరం వరకూ వెళ్లినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. భవిష్యత్తులో ఇది మరిన్ని రికార్డులు బద్దలు కొట్టనుందని, సూర్యుడికి 3.83 మిలియన్ మైళ్ల దూరంలో ఉన్న బిందువు వరకూ వెళ్లడం దీని చివరి గమ్యస్థానమని ప్రాజెక్టు మేనేజర్ ఆండీ డ్రైస్‌మాన్ వెల్లడించారు. ఆఖరి మజిలీ 2024 కల్లా పూర్తయ్యే అవకాశమున్నట్లు వివరించారు.

ఇది మా బృందానికి ఎంతో గర్వకారణం. అంతరిక్ష నౌక ప్రయోగించిన నాటి నుంచి దాని వేగం, దశ, దిశ వంటి వాటిని పరిశీలిస్తున్నాం. అక్టోబరు 31 నుంచి ప్రాజెక్టు మలి దశ మొదలు కాబోతోంది. సూర్యుడికి ఇంకా దగ్గరగా వెళ్లి నవంబరు 5న అత్యంత సమీప బిందువును చేరుకుంటుంది. సూర్యుడి రహస్యాలను కనిపెట్టే క్రమంలో.. భానుడికి అతి సమీపానికి వెళ్లిన పార్కర్ మాకు బాగా సహకరిస్తోంది. ఈ పరిస్థితుల్లో సోలార్ పార్కర్ సూర్యుడి నుంచి దారుణమైన ఉష్ణోగ్రత, రేడియేషన్ ఎదుర్కొంటోంది.

అని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. గతంలో సూర్యుడికి దగ్గరగా వెళ్లిన రికార్డు 1976లో అమెరికా, జర్మనీ సంయుక్తంగా పంపిన హిలియోస్-2పేరు మీద ఉంది. ఇప్పుడు ఆ రికార్డును పార్కర్ ప్రోబ్ అధిగమించింది.

# ఆర్బీఐపై అరుణ్ జైట్లీ మండిపాటు



న్యూఢిల్లీ : భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ)పై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తీవ్రంగా విరుచుకుపడ్డారు. 2008 నుంచి 2014 మధ్య కాలంలో బ్యాంకులు యథేచ్ఛగా, విచక్షణారహితంగా రుణాలు ఇస్తూ ఉంటే ఆర్బీఐ పక్క చూపులు చూసిందని దుయ్యబట్టారు.

ఇటీవలి కాలంలో ప్రభుత్వానికి, ఆర్బీఐకి మధ్య ఉద్రిక్త వాతావరణం కనిపిస్తోంది. గత శుక్రవారం ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ విరాల్ ఆచార్య మాట్లాడుతూ కేంద్ర బ్యాంకు స్వతంత్రతను తగ్గించడం తీవ్ర విపత్తుకు దారి తీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆర్బీఐ అధికారాలను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే సంకేతాలను ఆయన పంపించారు. ఆయన ఈ విధంగా బహిరంగంగా మాట్లాడటం పట్ల ప్రభుత్వ పెద్దలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

అమెరికా-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక నిర్వహించిన నాయకత్వ సదస్సులో మంగళవారం జైట్లీ మాట్లాడుతూ 2008 నుంచి 2014 మధ్యకాలంలో చూడండి, అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం తర్వాత, ఆర్థిక వ్యవస్థను కృత్రిమంగా నడపటం కోసం, మీ తలుపులు బార్లా తెరవండి, విచక్షణారహితంగా రుణాలివ్వండి అని బ్యాంకులకు చెప్పారు అని మండిపడ్డారు. విచక్షణారహితంగా రుణాలిస్తూ ఉంటే కేంద్ర బ్యాంకు పక్క చూపులు చూసిందన్నారు. నేటి ప్రభుత్వం పరపతి పెరిగే విధంగా రుణాలివ్వాలని బ్యాంకులను ప్రోత్సహించిందని, దీనివల్ల ఒక ఏడాదిలో క్రెడిట్ గ్రోత్ సాధారణ సగటు 14 శాతం నుంచి 31 శాతానికి పెరిగిందని తెలిపారు.

# భాజపాలో అవినీతి ఎక్కువ

దిల్లీ: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న మధ్యప్రదేశ్‌లో రాజకీయ వేడి రాజుకుంది. ఇప్పటికే అధికార భాజపా, కాంగ్రెస్ ప్రచారాల జోరు పెంచాయి. ఈ క్రమంలో ఇరు పార్టీలు పరస్పరం విమర్శల దాడికి దిగాయి. సోమవారం మధ్యప్రదేశ్‌లో పర్యటించిన కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌పై పలు అవినీతి ఆరోపణలు చేశారు. జబువాలోని ఓ ర్యాలీలో పాల్గొన్న రాహుల్ మాట్లాడుతూ.. పనామా పత్రాల కుంభకోణంలో సీఎం చౌహాన్ కుమారుడి పేరు ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే రాహుల్ ఆరోపణలపై ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750


# జగన్ గాయంలో ఎలాంటి విష నమూనాలు లేవు

హైదరాబాద్: వైకాపా అధ్యక్షుడు జగన్ గాయాన్ని వైద్యులు మంగళవారం పరిశీలించారు. గాయం ఇంకా తగ్గలేదని, పూర్తిగా నయం కావడానికి ఆరువారాల సమయం పడుతుందని చెప్పారు. లోటస్ పాండ్‌లో ఆయన్ను పరిశీలించిన అనంతరం సిటీ న్యూరో సెంటర్ డాక్టర్ శివారెడ్డి మీడియాతో మాట్లాడారు. కోడికత్తితో చేసిన గాయంపై రక్త నమూనాల నివేదిక వచ్చిందని, అందులో ఎలాంటి విష నమూనాలు లేనట్లు గుర్తించామని ఆయన స్పష్టం చేశారు. పాదయాత్రకు వెళ్లాలనే అభిప్రాయంలోనే జగన్ ఉన్నారని, అయితే కొన్ని జాగ్రత్తలతో కొనసాగించవచ్చని తాము చెప్పినట్లు శివారెడ్డి వివరించారు.

### గ్రామీణాభివృద్ధి ప్రణాళికలే లక్ష్యంగా

# తెదేపా మేనిఫెస్టో

### జియోట్యాగింగ్ ద్వారా అభివృద్ధి

### సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

### రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్



విజయవాడ: గ్రామీణ స్థాయి అభివృద్ధి ప్రణాళికలే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఉంటుందని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపైనే తమ పార్టీ దృష్టిసారించి అందుకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రచిస్తుందని వెల్లడించారు. విజయవాడ గేట్ వే హోటల్‌లో నిర్వహించిన గ్రామస్థాయిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల అమలు అంశంపై నిర్వహించిన సదస్సుకు హాజరైన ఆయన.. 11 స్టార్ల విధానాన్ని గ్రామాభివృద్ధి కోసం అనుసరిస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధిని అధ్యయనం చేసేందుకు 40 రకాల ప్రామాణికాలను అంచనా వేస్తున్నామని.. జియోట్యాగింగ్ ద్వారా అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేస్తామని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో సురక్షితమైన తాగునీరు, పరిసరాలు, కుటుంబ ఆరోగ్యం, ఆదాయం తదితర అంశాలపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందని, ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించటంలో ఏపీ అగ్రస్థానంలో ఉంటుందని ఆయన వెల్లడించారు.

# డీసిపి-2గా నూతన బాధ్యతలను స్వీకరించిన అద్నాన్ నయీమ్ అస్మి



గాజువాక: జోన్-2 డీసిపిగా అద్నాన్ నయీమ్ అస్మి నూతన బాధ్యతలను స్వీకరించారు. మంగళవారం గాజువాక సౌత్ సబ్‌డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఈ బాధ్యతలను స్వీకరించారు. తొలిత సౌత్, ఆర్బర్ పరిధిలోని ఎసీపి, సిఐ, ఎస్సై, పోలీస్‌సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతిభద్రతలకు విశాఖ నగరానికి ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. విశాఖతో తనకు ఇంతక ముందు అనుబంధం వుందని, తన తొలి పోస్టింగ్ రంపచోడవరంలో బాధ్యతలను చేపట్టినట్లు తెలిపారు. గాజువాకలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉన్న నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారికి న్యాయం జరిగేటట్లు చర్యలు చేపడతా మని అన్నారు. పోలీసులకు ప్రజలకు అంతరం తగ్గాలని అన్నారు. ప్రజలం దరూ పోలీసులకు సహకరించాలని, అప్పుడే శాంతిభద్రతలను కాపాడ వచ్చునని అన్నారు. అపరిచితులు కంటబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే అసాంఘిక శక్తుల చర్యల పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించేవారెవరైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్-1 డీసీపి, ఏసీపిలు ప్రేమకాజల్, రంగరాజు, ట్రాఫిక్ ఏసీపి కె.ప్రభాకర్, సి.ఐలు కోరాడారామారావు, ఇ.కేశవరావు, సోమశేఖర్, స్వామినాయుడు, ఎస్సైలు సతీష్, భాస్కర్, మన్మధరావు, పోలీస్ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com